# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 28 ఆగస్టు, 2026 | పేజీలు : 08


## భూముల వివరాలతో సమగ్ర నివేదికలు ఇవ్వాలి




వివరాలు మెయిన్‌లో...

# వేగంగా అభివృద్ధి పనులు : కలెక్టర్



**ప్రజాపక్షం / మందమర్రి :** కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. మందమర్రి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ గురువారం సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అనంతరం విద్యాలయంలోని వంటశాల, భోజనశాలలను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, వంటశాలలో పాటిస్తున్న పారిశుద్ధ్య ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ విద్యాబోధన, వసతులు, భోజనం, తాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరదవెల్లి దత్త క్షేత్రానికి
# బోట్ పునః ప్రారంభం



వివరాలు మెయిన్‌లో...

# సెప్టెంబర్ 1న 'చలో ఢిల్లీ'

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఎస్. విలాస్

సిపిఐ కార్యాలయానికి తక్షణమే స్థలం కేటాయించాలి



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ప్రజా సమస్యల సాధన కోసం సెప్టెంబర్ 01న చేపట్టనున్న 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ ఎస్. విలాస్ పిలుపునిచ్చారు.గురువారం నిర్మల్‌లోని సిపిఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి కామ్రేడ్ భూక్యా రమేష్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్. విలాస్ మాట్లాడారు.దేశంలో పెరుగుతున్న నిత్యావసర ధరలను వెంటనే కట్టడి చేయాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలని, రైతులకు పంటల కనీస మద్దతు ధర చట్టాన్ని తక్షణమే ఆమోదించాలని కోరారు. ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా, సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 1న నిర్వహించే 'చలో ఢిల్లీ' పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.అలాగే సెప్టెంబర్ 17న నిర్వహించే తెలంగాణ సాయుధ పోరాట దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా, విజయవంతం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.పార్టీ కార్యకలాపాల నిర్వహణ కోసం సిపిఐ కార్యాలయానికి ప్రభుత్వం తక్షణమే స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యవర్గ సమావేశంలో సిపిఐ నాయకులు కామ్రేడ్ ఎస్.ఎన్. రెడ్డి, పి. పద్మలతో పాటు పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్య సాధనకు కృషి, పట్టుదల అవసరం



వివరాలు మెయిన్‌లో...

## మాదకద్రవ్యాల నియంత్రణ దిశగా పకడ్బందీ చర్యలు



వివరాలు మెయిన్‌లో...

## యూరియా యాప్ రద్దు చేయాలంటూ రైతుల డిమాండ్

**ప్రజాపక్షం/ భీమ్‌గల్‌రూరల్/ భీమ్‌గల్:** వ్యవసాయానికి ఉపయోగించే యూరియా కోసం రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతుకు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని బడాబీమ్‌గల్ గ్రామ రైతులు సొసైటీ గోదాం ముందు ఆందోళనకు దిగారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ యాప్‌తో రైతులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని ముందుగా బుకింగ్ చేసుకున్న రైతులకు యూరియా పంపిణీ చేస్తున్నామంటూ అవగాహన లేకపోవటంతో సరైన సమయానికి యూరియా పొందలేకపోతున్నామన్నారు. యాప్ ఓపెన్ చేయగానే నో స్టాక్ చూపిస్తుందని, కానీ ఇతర గ్రామస్తులకు బుకింగ్ ఎలా జరుగుతుదని రైతులు మండిపడ్డారు. యాప్‌ను తొలగించి గతంలో పంపిణీ చేసినట్లుగా అర్హత కలిగిన రైతుకు అవసరమైన యూరియా ఎరువులు అందించాలని అధికారులను కోరారు. గ్రామంలోనే రైతులకు సరిపడా యూరియా నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.



## సొంతింటి కలను నెరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వమేనని మొగిలిపేట గ్రామ సర్పంచ్ గోల్కొండ కళా రమేష్ అన్నారు. ఈ మేరకు మొదటి విడతలో మంజూరైన గ్రామానికి చెందిన పల్లె పుష్ప సురేష్ ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ముఖ్యఅతిథి హాజరై ప్రారంభించి లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోల్కొండ కళా రమేష్,ఉప సర్పంచ్ దండ వేణి రాజేందర్,పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, వార్డు సభ్యులు విజయ్ ,దేవదాస్, సాయిలు,రమేష్,నాయకులు జలపతి రెడ్డి,రాజేందర్ రాజారెడ్డి,నరసయ్య,తదితరులు ఉన్నారు

## ముత్యంపేటలో సర్ 2026 గ్రామ సభ

**ప్రజా పక్షం/మల్యాల:** సర్ 2026 కార్యక్రమంలో భాగంగా చొప్పదండి నియోజకవర్గ పరిధిలోని జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో గురువారం గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ (ఈసీఐ),ప్రసూనాంభ హైదరాబాద్ హాజరై కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్ఐఆర్–2026కు సంబంధించిన అంశాలపై గ్రామస్థులు,ఓటర్లతో చర్చించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆదిరెడ్డి ,తహశీల్దార్ శ్రీనివాస్,వార్డు సభ్యులు, ఓటర్లు,బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్,మండల వ్యవసాయ అధికారి, గ్రామ పంచాయతీ సిబ్బంది, గిర్దావర్ తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## రాఖీల కొనుగోళ్లతో కిటకిటలాడుతున్న దుకాణాలు

**ప్రజాపక్షం/ వేములవాడటౌన్:** శుక్రవారం రక్షాబంధన్ పండుగను పురస్కరించుకుని వేములవాడ పట్టణంలో ముందస్తు పండుగ వా తావరణం నెలకొంది. సోదరభావానికి, ఆప్యాయతకు నిదర్శనంగా నిలిచే ఈ పవిత్రమైన రాఖీ పూర్ణిమ వేడుకల కోసం వేములవాడ వీధులన్నీ రంగురంగుల రాఖీల కాంతులతో కలకలలాడుతున్నాయి. పట్టణంలోని ప్రధాన రహదారులతో పాటు మార్కెట్ వీధుల్లో వెలిసిన రాఖీల ప్రత్యేక దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. ఉదయం నుంచే మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో వీధుల్లోకి వచ్చి తమ సోదరుల కోసం ప్రత్యేకమైన రాఖీలను ఎంచుకుంటూ సందడి చేస్తున్నారు.పండుగ కొనుగోళ్ల హడావుడితో వేములవాడ ప్రధాన రహదారులన్నీ ఆధ్యాత్మిక, పండుగ శోభను సంతరించుకున్నాయి.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి

**ప్రజాపక్షం/ముత్తారం:** మంథనిలోని ఫంక్షన్ హాల్‌లో గురువారం ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన మేకల వెంకట రాజాంపావని దంపతుల కుమార్తె సాయి శృతిక రవికుమార్ ల వివాహ వేడుక వైభవంగా జరిగింది.ఈ వేడుకకు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం ముఖ్య అతిథిగా హాజరై,నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్‌టిఎ కార్యాలయాన్ని సందర్శించిన ట్రినిటి విద్యార్థులు



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ సలేహ్‌నగర్‌లోని ట్రినిటీ – ది స్కూల్ ఆఫ్ లెర్నింగ్ లో విద్యార్థులు విద్యా పర్యటనలో భాగంగా గురువారం ఆర్‌టీఏ కార్యాలయాన్ని సందర్శించారు. ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రత, ట్రాఫిక్ సంకేతాలు, డ్రైవింగ్ పరీక్షలు, డ్రైవింగ్ లైసెన్స్ ప్రక్రియ, బాధ్యతాయుతమైన రహదారి ప్రవర్తనపై విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కల్పించేందుకు ట్రినిటి యాజమాన్యం ఈ సందర్శన నిర్వహించారు. ఈ సందర్శన సందర్భంగా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు సాగర్, కీర్తి ఉదయ్,హరిత యాదవ్ విద్యార్థులతో మాట్లాడి, రహదారి భద్రతకు సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలను వివరించారు. సరైన విధంగా హెల్మెట్ ధరించడం వల్ల తీవ్రమైన తలకు గాయాలు సంభవించే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, విద్య అనేది కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా విద్యార్థులకు నిజ జీవిత అనుభవాలను అందించాలని అన్నారు. అకాడమిక్ డైరెక్టర్ డా. దాసరి మమతా రెడ్డి మాట్లాడుతూ అనుభవాత్మక విద్య తరగతి గది బోధనను మరింత బలోపేతం చేసి, విద్యార్థుల్లో ప్రాయోగిక అవగాహనను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ రత్నమాల బెహరా మాట్లాడుతూ, విద్యా విహారయాత్రలు అనుభవాత్మక విద్యకు పాఠశాల ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.

## బిఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు అవాస్తవం

### సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముద్దం నగేశ్




**ప్రజాపక్షం / గంగాధర :** నారాయణపూర్ కుడి కాలువ పనులపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని క్షేత్రస్థాయిలో సాగునీటి పనులను అడ్డుకుంటూ రైతులలో గందరగోళం సృష్టిస్తున్నారని గంగాధర మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ముద్దం నగేశ్ ధ్వజమెత్తారు. గురువారం గంగాధరలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. ప్రాజెక్టులపై కనీస విషయ పరిజ్ఞానం లేకుండా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని తమ హయాంలో 98 శాతం కాలువ పనులు పూర్తి చేశామని చెప్పడం వారి అజ్ఞానానికి నిదర్శనమని మండిపడ్డారు. బిఆర్ఎస్ నాయకులు చెబుతున్నది నిజమైతే ఎమ్మెల్యే సత్యం రూ.43.50 కోట్లు నిధులు ఎందుకు మంజూరు చేయించారో చెప్పాలని డిమాండ్ చేశారు. 2 శాతం పనులకు ఇన్ని కోట్ల అవసరమేముందని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని ఈ పెండింగ్ పనులతోపాటు మిగిలిన డిస్ట్రిబ్యూటరీ ఛానల్స్, మైనర్ కాలువల నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు ఎమ్మెల్యే సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు, అసత్య ప్రచారాలు మానుకోకపోతే స్థానిక రైతులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి మహేందర్, సర్పంచులు వేముల భాస్కర్, బీర్ల ఆనందం, దాసరి శంకరయ్య, పడాల భాగ్యలక్ష్మి రాజన్న, బాసవేణి శ్రీనివాస్, కడారి హారిక కనకయ్య, చిందం ఆంజనేయులు, గుండవేని లావణ్య తిరుపతి, కొలిపాక కవిత మల్లేశం, దీకొండ బాబ లక్ష్మి మధు పాల్గొన్నారు.

## యశోదలో అధునాతన ప్లాస్టిక్ సర్జరీ యూనిట్ ప్రారంభం

### ప్రముఖ ప్లాస్టిక్ సర్జన్ డా.శశికాంత్ మద్దు

**ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ :** ప్లాస్టిక్ సర్జరీ అనేది కేవలం రూపాన్ని మార్చడం మాత్రమే కాదని ఇది అవయవాల పనితీరును, ఆత్మ విశ్వాసాన్ని, జీవన ప్రమాణాలను పునరుద్ధరించడానికి కూడా ఉపయోగపడుతుందని ప్రముఖ యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ కన్సల్టెంట్ ప్లాస్టిక్ సర్జన్ డా.శశికాంత్ మద్దు తెలిపారు. కరీంనగర్ యశోద మెడికల్ సెంటర్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో తన ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ప్లాస్టిక్ సర్జరీని ప్రారంభించినట్లు వెల్లడించారు. ఈ కేంద్రం ద్వారా రైనోప్లాస్టీ, లైపోసక్షన్‌తో పాటు క్లిష్టమైన పునర్నిర్మాణ శస్త్రచికిత్సలకు అత్యాధునిక సేవలు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ముఖ సౌందర్యంతో పాటు శ్వాస సమస్యలను పరిష్కరించేందుకు ప్రైమరీ రివిజన్, ప్రిజర్వేషన్, ఫంక్షనల్ రైనోప్లాస్టీ విధానాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. చికిత్సకు ముందు 3డీ ఇమేజింగ్, ఫోటోగ్రఫీ, సిమ్యులేషన్, సర్జికల్ ప్లానింగ్ వంటి ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నట్లు చెప్పారు. చీలిక పెదవి, అంగిలి, మైక్రోటియా, క్రానియోఫేషియల్ అసాధారణతలు, పుట్టుకతో వచ్చే చేతి లోపాలు, కాలిన గాయాల వైకల్యాలు, వాస్క్యులర్ వంటి సమస్యలకు సమగ్ర చికిత్స అందిస్తామని వివరించారు. ఈ సమావేశంలో సీనియర్ మేనేజర్ సుధీర్ రెడ్డి, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పొన్నాల రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంఎ నూతన కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవం

**ప్రజాపక్షం/కోరుట్ల :** కోరుట్ల పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) నూతన కార్యవర్గ ఎన్నికల సమావేశం సీనియర్ వైద్యులు డాక్టర్ డా. అనూప్ రావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో ఐఎంఏ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కోరుట్ల ఐఎంఏ అధ్యక్షులుగా డాక్టర్ వేముల రవికిరణ్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ పసునూరి మనోజ్ కుమార్, కోశాధికారిగా డాక్టర్ ముక్క ఇంద్రనీల్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ రమేష్,సహాయ కార్యదర్శిగా డాక్టర్ నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వేముల రవి కిరణ్ మాట్లాడుతూ వైద్యుల వృత్తిపరమైన భద్రత, సంక్షేమం, గౌరవం,సామాజిక భద్రతకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.సభ్యుల మధ్య ఐక్యతను పెంపొందిస్తూ, ప్రతి వైద్యుడికి ఐఎంఏ అండగా నిలిచేలా కార్యక్రమాలను రూపొందిస్తామని అన్నారు.అదేవిధంగా వైద్య రంగంలో వస్తున్న ఆధునిక మార్పులు, నూతన వైద్య విధానాలు, సాంకేతిక పరిజ్ఞానంపై వైద్యులకు అవగాహన కల్పించేందుకు నిరంతర వైద్య విద్యా కార్యక్రమాలు, సదస్సులు, శిక్షణా కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తానని అన్నారు.ప్రధాన కార్యదర్శి డాక్టర్ పసునూరి మనోజ్ కుమార్ మాట్లాడుతూ వైద్యుల సంక్షేమంతో పాటు ప్రజారోగ్య పరిరక్షణకు కూడా ఐఎంఏ తరఫున మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన సందర్భాల్లో ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. వైద్య వృత్తి గౌరవం, వైద్యుల హక్కులు, వృత్తిపరమైన భద్రతను పరిరక్షించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో డా.అనూప్ రావు,డాక్టర్ మహాదేవ్, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ శంకర్,డాక్టర్ రేగొండ రాజేష్, డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ అన్వేష్, డాక్టర్ సంపత్, డాక్టర్ అశోక్ తదితర వైద్యులు పాల్గొన్నారు.నూతన కార్యవర్గానికి సభ్యుల సహకారం, సూచనలు అందించాలని కోరుతూ,అందరి భాగస్వామ్యంతో ఐఎంఏను మరింత శక్తివంతమైన వేదికగా తీర్చిదిద్దుతామని వారు తెలిపారు.

## ఎమ్మెల్యేకి చిత్తశుద్ధి ఉంటే రాజీనామా చేసి దీక్ష చేపట్టాలి

**ప్రజాపక్షం / గన్నేరువరం :** డబుల్ రోడ్డు ఉద్యమంతో మానకొండూర్ ఎమ్మెల్యేగా గెలిచిన కవ్వంపల్లి సత్యనారాయణ తనకు చిత్తశుద్ధి ఉంటే తన పదవికి రాజీనామా చేసి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టాలని యువజన సంఘాలు డిమాండ్ చేశాయి. గన్నేరువరంలో డబుల్ రోడ్డు నిర్మాణం కోసం గురువారం మండల కేంద్రంలో యువజన సంఘాల నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 30న మండల కేంద్రంలో యువజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించే నిరాహార దీక్షలో పాల్గొని దీక్ష చేపట్టాలన్నారు. నిరాహార దీక్షకు ఎమ్మెల్యే సిద్ధమైతే తాము కూడా అండగా ఉంటామన్నారు. ఈ దీక్షకు అఖిలపక్షం ప్రతిపక్షాలు, మండలంలోని ప్రతి ఒక్కరూ మద్దతు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాల్వ నాగరాజు, మచ్చ సాయికృష్ణ, కాలువ శ్రీకాంత్, నక్క అరవింద్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రనరసింహ ఆలయ పునర్నిర్మాణానికి రూ.10 కోట్లు మంజూరు

**ప్రజాపక్షం/ధర్మపురి :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీ ఉగ్రనరసింహస్వామి దేవాలయ పునర్నిర్మాణానికి గోదావరి పుష్కరాల నిధుల నుంచి రూ.10 కోట్ల నిధులు మంజూరయ్యాయి.రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో ఈ నిధులు మంజూరైనట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ తెలిపారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన,దేవాదాయశాఖ కమిషనర్ ఆధ్వర్యంలో స్థానిక వేదపండితులతో సమావేశం జరగనున్నట్లు, ఆలయ పునర్నిర్మాణ పనుల ప్రణాళిక,ఇతర అంశాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించనున్నారు.

## అన్నతమ్ముళ్లకు హెల్మెట్ బహుమతిగా ఇవ్వండి:ట్రాఫిక్ ఆర్ఎస్ఐ

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** అక్కచెల్లెళ్ళు రక్ష బంధన్ సందర్భంగా అన్నతమ్ముళ్లకు హెల్మెట్ బహుమతిగా ఇచ్చి వాహనం నడిపే సమయంలో హెల్మెట్ ధరించేలా చూడాలని సిరిసిల్ల ట్రాఫిక్ ఆర్ఎస్ఐ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం సిరిసిల్ల ట్రాఫిక్ పోలీసులు నేతాజీ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన రక్షాబంధన్ వేడుకల్లో విద్యార్థులతో కలిసి రహదారి భద్రత,ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగించడం వల్ల ప్రాణాపాయం నుండి బయట పడవచ్చని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించడంతో పాటు తమ కుటుంబ సభ్యుల భద్రతను కాపాడుకోవచ్చని అన్నారు.

## పార్టీ కోసం పనిచేసిన ప్రతీ ఒక్కరికి గుర్తింపు ఉంటుంది

**ప్రజాపక్షం /ముస్తాబాద్:** ముస్తాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీని 21 మందితో నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గజ్జలరాజు మాట్లాడుతూ,పార్టీ జెండా ఎజెండాలను ముందుకు తీసుకు వెళుతూ పార్టీ లైన్ దాటకుండా క్రమశిక్షణతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని గజ్జెల రాజు సూచించారు. పార్టీ కోసం పనిచేసే ప్రతీ ఒక్కరికీ గుర్తింపు లభిస్తుందని అన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని తెలుపుతూ నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కమిటీకి సహకరించిన జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి కి గజ్జెల రాజు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి మాజీ ఎంపిటిసి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన మహమ్మద్ మస్తాన్ తల్లి మహమ్మద్ రాజు బి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మరణంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.ఈ విషయం తెలుసుకున్న స్థానిక మాజీ ఎంపిటిసి పోతుపెద్ది కిషన్ రెడ్డి గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మానవతా దృక్పథంతో వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యం చెప్పారు.అనంతరం బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇస్తూ, రూ. 2,000ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గ్రామ ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్,వార్డు సభ్యులు మహమ్మద్ కాజా,నరేడ్ల రమేష్, గ్రామస్తులు ముష్కే సదానందం, మహమ్మద్ రాయబోస్ తో పాటు మృతురాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వేములవాడ 9వ వార్డులో 'సర్' ప్రక్రియపై అభ్యంతరాల స్వీకరణ



**ప్రజా పక్షం/ వేములవాడ టౌన్:** వేములవాడ పట్టణంలోసర్ ప్రక్రియలో భాగంగా 9వ వార్డు పరిధిలోని పద్మశాలి సంఘంలో వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్‌నోటీసులు అందుకున్న ఓటర్లు హాజరై తమకు సంబంధించిన అభ్యంతరాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఆర్ ఐ శ్రీనివాస్, బీఎల్ఓలు గుర్రం లత, రజిత, నీతూ కుమారి, దేవయ్య, సురేందర్ పాల్గొని ఓటర్ల నుంచి అభ్యంతరాలను స్వీకరించారు. ఓటర్ల వివరాలు, జాబితాలోని అంశాలను పరిశీలిస్తూ అవసరమైన ప్రక్రియపై వారికి సూచనలు అందించారు. కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ ఇప్పపూల మమత అజయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుక రమేష్, మైలారం రాము పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియపై గ్రామ సభ

**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలం ఆచంపల్లి గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ ఆరే తేజశ్రీ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఓటర్ సమగ్ర సవరణ గురించి ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభ స్పెషల్ ఆఫీసర్ ఎపిఓ టి.సత్య ప్రకాశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఓటర్ జాబితా సవరణ గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ జక్కుల అనూష శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఏలే స్వప్న, వార్డు సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

## యశ్వాడలో భూ భారతి రీ సర్వే

**ప్రజాపక్షం/గన్నేరువరం:** తెలంగాణ ప్రభుత్వం ఆధునిక సాంకేతికత పరిజ్ఞానంతో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న మొదటి విడత భూ భారతి రీ సర్వే ద్వారా రైతులకు శాశ్వత భూ సమస్యల నుంచి విముక్తి కలుగుతుందని కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ డా.డి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం గన్నేరువరం మండలం యశ్వాడ గ్రామంలో నిర్వహించిన భూ భారతి రీ సర్వే గ్రామ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి రీ సర్వే ద్వారా ఖచ్చితమైన జియో రిఫరెన్స్‌డ్ కాడస్ట్రల్ మ్యాపులు, శాశ్వత డిజిటల్ భూ రికార్డులను ప్రభుత్వం తయారు చేస్తోందని అన్నారు. సర్వే పూర్తయిన తర్వాత ప్రతి రైతుకు వారి భూమికి సంబంధించిన శాటిలైట్ మ్యాప్‌లను అందజేస్తామని తెలిపారు. భూ వివాదాలకు ముగింపు పలుకుతూ అత్యంత పారదర్శకంగా సులభంగా డిజిటల్ రూపంలో ఈ ప్రక్రియ జరుగుతోందని రైతులందరూ అధికారులకు సహకరించి రీ సర్వేను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి కిషన్ రావు, తహసీల్దార్ నరేందర్, గ్రామ సర్పంచ్ లచ్చి నర్స్ తిరుపతితోపాటు స్థానిక అధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## మండలంలో వి బి –గ్రామ్ జి పనుల పరిశీలన



**ప్రజాపక్షం /ముస్తాబాద్:** ముస్తాబాద్ మండలంలోని మద్దికుంట గ్రామంలో గురువారం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డిఆర్‌డిఓ ) లక్ష్మీ నారాయణ వి బి –గ్రామ్ జి పథకం కింద చేపడుతున్న ఫారం పాండ్ల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన డిఆర్‌డిఓ రైతులు తమ వ్యవసాయ భూముల్లో ఫారం పాండ్లు (నీటి నిల్వ గుంతలు) తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఫారం పాండ్ల ద్వారా వర్షపు నీటిని భూమిలో నిల్వ చేసుకోవడంతో భూమిలో తేమ శాతం పెరిగి, పంటలకు అవసరమైన నీటి లభ్యత మెరుగుపడి, పంటల దిగుబడులు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం గ్రామంలోని కమ్యూనిటీ భూమిలో మొక్కలు నాటే కార్యక్రమంలో డిఆర్‌డిఓ పాల్గొని మొక్కలు నాటారు. నాటిన మొక్కల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. తదుపరి,మండల పరిషత్ కార్యాలయంలో పెన్షన్లకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం, గూడెం గ్రామాల్లో ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థుల యూనిఫారాల కుట్టు పనులను డిఆర్‌డిఓ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. యూనిఫారాల కుట్టు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలోడిపిఎం రవీందర్, ఎంపిడిఓ లచ్చాలు, ఎపిఓఆనందమోహన్, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీనివాస్, సాయి కృష్ణ క్షేత్ర సహాయకులు స్వామి, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## పన్నూర్ ప్రభుత్వ పాఠశాలలో నూతన టాయిలెట్ బ్లాక్ నిర్మాణం




**ప్రజాపక్షం/రామగిరి :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పన్నూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి మరో అడుగు పడింది. జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ డిఎంఎఫ్టి నిధుల నుండి నూతన టాయిలెట్ బ్లాక్ నిర్మాణానికి రూ. 4 లక్షలు మంజూరయ్యాయి.ఈ నిధులతో చేపట్టనున్న నిర్మాణ పనులకు గురువారం గ్రామ సర్పంచ్ చిందం మహేష్ భూమిపూజ చేసి,ముగ్గు పోసి పనులను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ చిందం మహేష్ మాట్లాడుతూ పాఠశాలలో త్వరగనే నిర్మాణ పనులను పూర్తి చేసి,విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. గ్రామంలోని విద్యా సంస్థల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు నిత్యం సహకరిస్తున్న రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.నూతన టాయిలెట్ బ్లాక్ నిర్మాణంతో పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపడతాయని, విద్యార్థులకు మరింత సౌకర్యవంతమైన, పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతుందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## బాలికల సంరక్షణతోనే బంగారు భవిష్యత్తు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** బాలికల రక్షణ,విద్య,సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది అని జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ దయా అరుణ అన్నారు. బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా గురువారం సుల్తానాబాద్‌లోని ఓల్డ్ ఏజ్ హోమ్, వికలాంగుల పాఠశాల, చిల్డ్రన్స్ హోమ్‌తో పాటు పలు సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో రాఖీ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా దయా అరుణ మాట్లాడుతూ రక్షాబంధన్ (రాఖీ పౌర్ణమి) అన్నది అన్నాచెల్లెళ్ల అనుబంధానికి, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ అని తెలిపారు.రాఖీ కట్టడం ద్వారా కేవలం అన్నాచెల్లెళ్ల బంధాన్ని మాత్రమే కాకుండా, సమాజంలో మహిళలు, బాలికల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలనే సందేశాన్ని కూడా చాటవచ్చన్నారు.బాలికలను భారంగా కాకుండా బాధ్యతగా, భవిష్యత్తు తరాల నిర్మాణకర్తలుగా చూడాలని ఆమె సూచించారు. ప్రతి బాలికకు సమాన విద్యావకాశాలు కల్పించి, చిన్న వయసులో వివాహాలు జరగకుండా అడ్డుకోవడంతో పాటు, బాలికలపై హింస, వివక్ష, బాల కార్మికత్వం వంటి సమస్యలను నిర్మూలించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం,ఆర్థిక సాధికారత కోసం అనేక పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని దయా అరుణ వివరించారు.బేటీ బచావో – బేటీ పడావో ద్వారా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆద్వర్యం లో బాలికల పట్ల సమాజ దృక్పథంలో మార్పు తీసుకురావడంతో పాటు వారి విద్య, సాధికారతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.బాలికలు పాఠశాల విద్యను మధ్యలోనే నిలిపివేయకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఉన్నత విద్య వరకు చదివించాలని సూచించారు. ఆడపిల్ల చదువుకుంటే ఒక కుటుంబం మాత్రమే కాకుండా మొత్తం సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు.అలాగే బాలికలు, మహిళలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్యా అవకాశాలు, రక్షణ వ్యవస్థలు, మహిళా సాధికారత కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. బాలికలకు తమ హక్కులు, ప్రభుత్వ సహాయ పథకాల గురించి అవగాహన ఉండటం ఎంతో అవసరమన్నారు. భరోసా కోఆర్డినేటర్ ఆశ్రిత, కేడర్ ఎన్జీవో ఆఫీసర్ సతీష్, ఓల్డ్ ఏజ్ హోమ్ కోఆర్డినేటర్ నరేడ్ల స్వామితో పాటు సిబ్బంది, విద్యార్థులు, చిన్నారులు పాల్గొన్నారు.బాలిక సాధికారత సాధిస్తే దేశ భవిష్యత్తు మరింత బలపడుతుంది అనే సందేశంతో రాఖీ వేడుకలు కొనసాగాయని జిల్లా కోఆర్డినేటర్ దయా అరుణ వివరించారు.

## రోడ్డు ప్రమాద బాధితుడికి పరామర్శ



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జక్కుల రమేష్‌ను జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీ చొప్పరి సదానందం గురువారం పరామర్శించారు.రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఆయన రమేష్ నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ బోలినేని బుచ్చంరావు, ముత్తారం మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీ,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ అల్లం నిర్మల పాపయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్ గౌడ్,ఉపాధ్యక్షుడు అమ్ము రవి,మాజీ ఉపసర్పంచ్ కలవేన శ్రీనివాస్, సీనియర్ నాయకులు అనుము సమ్మయ్య,ఆల్గం సంపత్,కెవి చారి,గుడి కొండాల్ రెడ్డి,మాదేళ్ల మధుకర్, మద్రి కుమారస్వామి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా చూసుకోవాలి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** అర్హులైన ఓటర్ల పేర్లు ఎలాంటి కా రణం చేతనైనా జాబితా నుంచి తొలగిపోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ వార్డ్ ఇన్‌చార్జ్‌లకు కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు సూర దేవరాజు సూచించారు. సిరిసిల్ల పట్టణంలో డ్రాఫ్ట్ లిస్టుకు సంబంధించిన వివరాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రతి బూత్ పరిధిలోని డ్రాఫ్ట్ లిస్టును పరిశీలించి, సం బంధిత ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించాలని, ఏవైనా అభ్యంతరాలు లేదా తప్పులు ఉన్నట్లయితే వాటిని గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆడెపు ప్రసాద్, అనబోయిన మల్లేశం, నర్మెట సురేష్ , కోడం నాగభూషణం, కొలకాని రాజేశం, రోడ్ల శ్రీనివాస్ రెడ్డి, నర్మెట శంకర్ పాల్గొన్నారు.

## రాఖీ పండుగ వేళ విషాదం

**ప్రజాపక్షం/ముత్తారం :** రాఖీ పండుగ వేళ ముత్తారం మండలంలో ఒక విషాదకర సంఘటన చోటుచేసుకుంది. ఆర్‌టిసి బస్సు దిగుతుండగా ప్రమాదవశాత్తు కింద పడి ఓ మహిళ తీవ్రంగా గాయపడింది. ఈ ఘటన పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలో గురువారం చోటుచేసుకుంది.కాలుపై నుంచి దూసుకెళ్లిన బస్సు టైరుస్థానికులు తెలిపిన వివరాల ప్రకారం., గోదావరిఖని డిపోకు చెందిన ప్రైవేటు ఆర్‌టిసి బస్సు ప్రయాణికులతో ఓడేడ్ వస్తోంది.ఈ క్రమంలో ముత్తారం మండలం ఓడేడు గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటేశ్వరపల్లి వద్ద ప్రయాణికులను దించేందుకు డ్రైవర్ బస్సును నిలిపారు. కాగా, గత కొంతకాలంగా వెంకటేశ్వరపల్లిలో అద్దెకు ఉంటున్న అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన ఎడ్ల సునీత అనే మహిళ ఆ బస్సు దిగుతుండగా ప్రమాదవశాత్తు కింద పడిపోయింది. సరిగ్గా అదే సమయంలో డ్రైవర్ బస్సును ముందుకు కదల్చడంతో ఆమె కాలుపై నుండి బస్సు వెనుక టైరు దూసుకెళ్లింది.ఆసుపత్రికి తరలింపుఈ ఘోర ప్రమాదంలో సునీత కాలు పూర్తిగా నలిగిపోయి తీవ్ర గాయమైంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు,తోటి ప్రయాణికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది క్షతగాత్రురాలికి ప్రాథమిక చికిత్స అందించి,మెరుగైనవైద్యం కోసం చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తర లించారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

**ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ :** రాష్ట్రంలో విద్యా రంగ సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని జార్జిరెడ్డి పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో వివిధ కాలేజీలలో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జార్జిరెడ్డి పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రత్నం రమేశ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల, కళా శాలల సమస్యలు అలాగే ఉన్నాయని విద్యార్థులకు పూర్తిస్థాయిలో పుస్తకాలు, దుస్తులు, నాణ్యమైన భోజనం అందించడంలో నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. హాస్టల్ భవనాలు లేక అద్దె భవనాలలోనే సంక్షేమ హాస్టల్స్ కొనసాగుతున్నాయని ఎస్‌సి,ఎస్‌టి,బిసిమైనార్టీ విద్యార్థులకు రావల్సిన ఫీజు రియంబర్స్ మెంట్ ఇంతవరకు అందలేదని దీంతో విద్యార్థులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని వెంటనే ఫీజు బకాయిలు విడుదల చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థుల పట్ల శక్తి స్కీమ్ పేరుతో జిఓ 97 రద్దు చేసి వారి భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, సురేశ్, రాకేశ్ , సందీప్, నవీన్, చందు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా 'సర్' గ్రామ సభలు



**ప్రజాపక్షం/ముత్తారం:** మండల పరిధిలోని హరిపురం, ఓడేడ్ ,ముత్తారంతో పాటు పలు గ్రామాల్లో ఆయా గ్రామా ల సర్పంచుల ఆ ధ్వర్యంలో సార్ గ్రామ సభలను గురువారం అత్యంత వైభవంగా ని ర్వహించారు. ఇందులో భాగంగా హరిపురం గ్రామ సర్పంచ్ మెంగని సమత తిరుపతి ఆధ్వర్యంలో సార్ కార్యక్రమంపై ప్రత్యేక గ్రామ సభను ఏర్పాటు చేశారు.ఈ సభలో పథకం యొక్క ప్రాధాన్యతను, గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కూస తిరుపతి,వార్డు సభ్యులు ఏజ్జ లత తిరుపతి,చేనవేన సాయికుమార్,అడ్డూరి మోహన్,బండారి రవీందర్,ఏగుర్ల జ్యోతి రాజు,యార సునిత రాజిరెడ్డి, జీపీఓ భాస్కర్,బీఎల్ఓ శ్రీపెల్లి సరోజనతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణపై ప్రజలకు అవగాహన

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : మండలంలోని మంచరామి గ్రామంలో సర్పంచ్ ఉప్పు లక్ష్మి ఆధ్వర్యంలో ఓటరు జాబితా సవరణపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పు లక్ష్మి ఓటరు జాబితా సవరణకు సంబంధించిన అంశాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు.ప్రతి ఒక్కరూ తమ ఓటు వివరాలను పరిశీలించుకుని,అవసరమైన సవరణలు ఉంటే సకాలంలో పూర్తి చేసుకోవాలని సూచించారు.

# ఓటర్ జాబితాలో సవరణపై గ్రామసభలు

ప్రజాపక్షం /మల్లాపూర్ : భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎస్ ఐ ఆర్ లో భాగంగా ఓటర్ జాబితాలు మార్పులు ,సవరణలపై మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలలో గ్రామసభలు నిర్వహించారు.ఈ సందర్భంగా అన్ని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభలు ఏర్పాటు చేసి,ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో నమోదు చేసుకున్న వివరాలను పరిశీలించుకుని, సవరణలపై ఓటర్లకు బిఎల్ఓ లు అవగాహన కల్పించాలని గ్రామ సభల్లో సూచించారు.

# 4వ ప్యానెల్ లాంగ్ వాల్ పనులను పూర్తి చేయాలి

ప్రజాపక్షం/రామగిరి : గురువారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్య నారాయణ సందర్శించారు.అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు నిర్దేశించిన సమయంలో లాంగ్ వాల్ పనులను పూర్తి చేయడానికి తీసుకొంటున్న చర్యలను డైరెక్టర్ కు వివరించారు. అనంతరం డైరెక్టర్ ఆపరేషన్స్ మాట్లాడుతూ లాంగ్వాల్ 4వ ప్యానెల్ సాల్వేజింగ్ పనుల పూర్తి చేసినందుకు గాను అందులో భాగస్వాములు అయిన వారికి అభినందనలు తెలిపారు. 4వ ప్యానెల్ తయారీ పనుల పై చర్చించి, భద్రత పై పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. భద్రత తో నిర్దేశించిన సమయంలో 4వ ప్యానెల్ పనులను పూర్తిచేసి,లాంగ్ వాల్ నుండి భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు,సూచనలు ఇచ్చారు.

# ఘనంగా లక్కారం వనభోజనాలు

ప్రజాపక్షం/ముత్తారం: ముత్తారం మండల పరిధిలోని లక్కారం గ్రామస్థులు శ్రావణ మాసం సందర్భంగా గురువారం ఘనంగా వనభోజనాలకు తరలివెళ్లారు.ప్రతి ఏటా నిర్వహించే ఆనవాయితీ ప్రకారం. గ్రామస్తులంతా ఒకేతాటిపైకి వచ్చి ఈ వనభోజనాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వనభోజనాలకు వెళ్లేముందు గ్రామ దేవతలైన చిన్నయ్య, పెద్దయ్య, భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి పోచమ్మ అమ్మవార్లకు గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామమంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని దైవాన్ని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మాజీ ఎంపీపీ, సర్పంచ్ అత్తె చంద్రమౌళి, మాజీ సర్పంచ్ పంజాల కుమారస్వామి, నాయకులు మాదాసి రమేష్,రాజాబాబు, ప్రసాద్, కొమురయ్య, స్వప్న, రవి, రాజా గట్టు, మల్లేష్ లతో పాటు లక్కారం గ్రామ ప్రజలు, మహిళలు,యువకులు పాల్గొన్నారు.

# వరిలో ఆకుముడత నివారణకు జాగ్రత్తలు తప్పనిసరి



ప్రజాపక్షం/ముత్తారం : ప్రస్తుత వానాకాలం సీజన్‌లో వరి పంటను ఆశించే ఆకుముడత (ఆకు చుట్టు పురుగు) పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని,పొలాలను గమనించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని ముత్తారం మండల వ్యవసాయ విస్తరణ అధికారి శశిధర్ కోరారు. మండల వ్యవసాయ అధికారి అనూష ఆదేశాల మేరకు గురువారం ఆయన మండలంలోని పలు గ్రామాల్లో వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి,రైతులకు పలు సూచనలు చేశారు.

**ఆకుముడత గుర్తింపు లక్షణాలు :** వరి పంటలో పచ్చని లార్వా (పురుగు) ఆకులను అటుఇటు దగ్గరకు చేర్చి గొట్టంలా చుట్టేస్తుందని ఏఈఓ వివరించారు.ఆ చుట్టిన ఆకుల లోపల ఉండి పత్రహరితాన్ని గీకి తినడం వల్ల ఆకులపై తెల్లటి చారలు ఏర్పడతాయని పేర్కొన్నారు.రైతులు నిశితంగా గమనించి,ఆ చుట్టుకుపోయిన ఆకులను తెరిచి చూస్తే లోపల పచ్చటి లార్వా పురుగులు కనిపిస్తాయని రైతులకు సూచించారు.

**నివారణ చర్యలు :** పంటను ఆకుముడత ఆశించినట్లు గమనిస్తే.. నివారణకు లీటర్ నీటికి కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2.0 గ్రాములు లేదా క్లోరిపైరిఫాస్ 2.0 మిల్లీ లీటర్లు చొప్పున (లేదా ప్రొఫెనోఫాస్ 2.0 మి.లీ. / ఫ్లూబెండమైడ్ 0.2 గ్రా.) నీటిలో కలిపి పంటపై పిచికారీ చేయాలని ఏఈఓ శశిధర్ సూచించారు. రైతులు సకాలంలో స్పందించి పురుగు మందులను పిచికారీ చేయడం ద్వారా పంట నష్టాన్ని నివారించుకోవచ్చని ఆయన తెలిపారు.

# వృత్తులను కులాలుగా విభజించడం సరైన పద్ధతి కాదు



ప్రజాపక్షం / గంగాధర : వృత్తులను కులాలుగా విభజించడం సరైన పద్ధతి కాదని విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోజు భిక్షపతి అన్నారు. గంగాధర మండలం మధురానగర్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం విశ్వ బ్రాహ్మణులను గుర్తించకపోవడంతోపాటు కుల వృత్తులను నిర్వీర్యం చేసిందన్నారు. పలుమార్లు మొరపెట్టుకున్నా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 5 శాతం ఉన్న విశ్వ బ్రాహ్మణులు అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించి ప్రజా పాలనలో అధికారం రావడానికి కీలక పాత్ర పోషించారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలనలో బీసీ వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసి విశ్వ బ్రాహ్మణుల కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని పాలక మండలిని నియమించి నిధులు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణనలో విశ్వ బ్రాహ్మణులు చేయు వృత్తులను కులం విభజించి ఐదు వృత్తులను ఐదు కులాలుగా బీసీ బి క్రమసంఖ్య 21 బి నుంచి తొలగించాలని అగ్రవర్ణాల కుట్రలో భాగంగా మమ్ములను పంచదాయులుగా విశ్వ బ్రాహ్మణులను పరిగణించి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పోలింగ్ కేంద్రాల వారిగా వార్డు సభలు

ప్రజాపక్షం/కోరుట్ల : ఎస్.ఐ.ఆర్. (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆగస్టు 27న పట్టణంలోని 33 వార్డుల్లో పోలింగ్ కేంద్రాల వారీగా వార్డు సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ వసంత తిరుమల, వైస్ చైర్మన్ మొహమ్మద్ షాహిద్ ఉల్ అహద్,మున్సిపల్ కమిషనర్ వి రాఘవేంద్ర,బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటరు జాబితాలను పరిశీలించి, సవరణ కోసం వచ్చిన నోటీసులకు సంబంధించిన పేర్లను సభల్లో చదివి ఆయా వార్డుల ప్రజలకు వినిపించారు. ఓటరు జాబితాలో తమ పేరు, వివరాలు సక్రమంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని ప్రజలు పరిశీలించుకునే అవకాశం కల్పించారు.ఓటరు జాబితాలో పేరు లేకపోవడం, పేరులో లేదా ఇతర వివరాల్లో తప్పులు ఉండటం,అర్హత ఉన్నప్పటికీ పేరు నమోదు కాకపోవడం వంటి అంశాలను అధికారులు ప్రజలకు వివరించారు. అర్హులైన కొత్త ఓటర్లు తమ పేర్లను నమోదు చేసుకునేందుకు, ఇప్పటికే నమోదైన ఓటర్లు తమ వివరాల్లో మార్పులు లేదా తప్పులను సరిచేసుకునేందుకు సంబంధిత దరఖాస్తులను సమర్పించే అవకాశం ఉందని తెలిపారు.అలాగే అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకునే అర్హులైన యువత ఓటరుగా నమోదు చేసుకోవచ్చని అధికారులు సూచించారు. కోరుట్ల మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్ ఉల్ అహద్ మాట్లాడుతూ. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా చూడటం, అనర్హమైన లేదా తప్పుగా నమోదైన వివరాలను సరిచేయడం లక్ష్యంగా అధికారులు చర్యలు చేపడుతున్నారని అన్నారు. ప్రజలు ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కుకు సంబంధించిన వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు.

# భారతీయ సంస్కృతి, సోదరభావాన్ని చాటిన ఏబీవీపీ సుల్తానాబాద్ శాఖ

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : భారతీయ సంస్కృతి సాంప్రదాయాన్ని ప్రతిబింబించేలా పాఠశాలలో కళాశాలలో ఏబీవీపీ సుల్తానాబాద్ శాఖ రాఖీ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రాఖీలు కట్టుకుని రాఖీ పండుగ ప్రాముఖ్యతను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ.. రాఖీ పండుగ భారతీయ సంస్కృతిలో అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, నమ్మకం, బాధ్యతలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. రాఖీ కేవలం ఒక దారం మాత్రమే కాదని, మన మధ్య ఉన్న ఆత్మీయ బంధాలను గుర్తుచేసే పవిత్రమైన సంప్రదాయమని పేర్కొన్నారు.పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు రాఖీ పండుగ యొక్క చారిత్రక,సాంస్కృతిక ప్రాధాన్యతను వివరించారు. భారతీయ పండుగల వెనుక ఉన్న గొప్ప విలువలను నేటి తరం విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.విద్యార్థులు తమ చదువుతో పాటు దేశ సంస్కృతి, సంప్రదాయాలు మరియు చరిత్రపై కూడా అవగాహన పెంచుకోవాలని సూచించారు.రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల బంధానికే కాకుండా సమాజంలో పరస్పర గౌరవం, సోదరభావం, ఐక్యతకు కూడా ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇతరులను గౌరవిస్తూ, సమాజంలో స్నేహభావం మరియు ఐక్యతను పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఒకరికొకరు రాఖీలు కట్టుకున్నారు. ఏబీవీపీ కార్యకర్తలు విద్యార్థులతో కలిసి రాఖీ పండుగ శుభాకాంక్షలు పంచుకున్నారు. పాఠశాలలు, కళాశాలల ప్రాంగణాల్లో పండుగ వాతావరణం నెలకొంది.విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు, సమాజంలో సోదరభావం మరియు ఐక్యతను పెంచే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఏబీవీపీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఏబీవీపీ మేరుగు సిద్ధార్థ ,కార్యకర్తలు శివసాయి,శ్రీహరి,అక్షయ్,లోకేష్,చరణ్,కళ్యాణ్ రామ్, ప్రణయ్ తేజ్, శ్రీనివాస్, విద్యార్థులు, పాఠశాలలు మరియు కళాశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రాఖీ పండుగను భారతీయ విలువలను ప్రతిబింబించేలా నిర్వహించి,విద్యార్థులకు సోదరభావం మరియు పరస్పర గౌరవం గురించి సందేశాన్ని అందించారు.

# ఘనంగా పంట నమోదు కార్యక్రమం

ప్రజాపక్షం/ముత్తారం : మండలం మచ్చుపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం డిజిటల్ క్రాప్ సర్వే (పంట నమోదు) కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి శశిధర్ ముత్ క్షేత్రస్థాయిలో యాప్ ద్వారా జరుగుతున్న సర్వే ప్రక్రియపై రైతులకు అవగాహన కల్పించారు.ప్రభుత్వ పథకాలు,రాయితీలు పొందడానికి రైతులు తాము సాగు చేసిన వరి, పత్తి, ఆయిల్ పామ్,కూరగాయలు వంటి అన్ని రకాల పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని అధికారులు స్పష్టం చేశారు.ఇందుకోసం సర్వే నంబర్ల వారీగా పంట రకం,నీటిపారుదల సౌకర్యం తదితర వివరాలు అందించి సహకరించాలని కోరారు. అదే విధంగా, పీఎం కిసాన్ లబ్ధిదారులు తమ తదుపరి విడత సొమ్మును సకాలంలో పొందడానికి ఖచ్చితంగా ఫేషియల్ ఈకేవైసీ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలువేరి జ్యోతి లక్ష్మణ్ స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# కోతుల బెడదను తొలగించాలని వినతి

ప్రజాపక్షం/మల్లాపూర్ : మల్లాపూర్ మండల కేంద్రంలో కోతుల బెడద ఎక్కువైందని, వాటి నుండి గ్రామ ప్రజలను కాపాడాలని గ్రామానికి చెందిన పలువురు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ కు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు.కోతుల బెడదతో మూడో వార్డులో ఇటీవలే నివసించే గర్భిణీ స్త్రీ పైకి కోతులు దూసుకు రావడంతో భయానికి గురై భవనం పై నుండి కింద పడిపోయిందని తక్షణమే ఆసుపత్రికి సైతం తరలించినట్లు తెలిపారు.ఇళ్లలోకి కోతులు చొరబడి ఆహార వస్తువులను ఎత్తుకు వెళ్తున్నాయని దృష్టి సారించి వాటి బెడద నుండి గ్రామస్తులను కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ సురేష్ రెడ్డి, వైస్ చైర్మన్ గంగా నరసయ్య, గ్రామస్తులు రాజు, ప్రతాపరెడ్డి, జీవన్ రెడ్డి, శేఖర్ రాజారెడ్డి రమేష్, చంద్రయ్య, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

# ఉద్యోగ విరమణ పొందనున్న అధికారికి ఆత్మీయ సన్మానం

ప్రజాపక్షం/రామగిరి : గురువారం అడ్రియాల లాంగ్ వాల్ గని నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న అడ్రియాల లాంగ్ వాల్ గని ప్రాజెక్ట్ ఇంజినీర్ టి.రఘురామ్ ను డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్య నారాయణ సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టి.రఘురామ్ సింగరేణి సంస్థలో వివిధ ఏరియాలలో, వివిధ గనులు, విభాగాలలో,వివిధ హోదాలలో విధేయతతో,అంకితభావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు.ఉద్యోగ విరమణ అనంతరం ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు,రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్,తదితరులు పాల్గొన్నారు.

# రోస్టర్ లోపాలతో మాలలకు తీవ్ర అన్యాయం

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : విద్యా,ఉద్యోగ అవకాశాలలో జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని,రోస్టర్ విధానాన్ని సమీక్షించి వెంటనే సవరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 31న తలపెట్టిన చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జై తెలంగాణ మాల మహానాడు వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు దళితరత్న నల్లల కనకరాజు పిలుపునిచ్చారు.గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో చలో సెక్రటేరియట్ ముట్టడికి సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నల్లల కనకరాజు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల ప్రధాన ఉద్దేశం అణగారిన వర్గాలకు విద్య, ఉద్యోగ రంగాల్లో సమాన అవకాశాలు కల్పించడమేనని గుర్తుచేశారు.ప్రస్తుత రోస్టర్ విధానం కారణంగా మాలలకు రావాల్సిన అవకాశాలు తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రోస్టర్‌లో 22వ స్థానం మహిళలకు,46వ స్థానం పురుషులకు కేటాయించడం వల్ల ప్రతి ఉద్యోగ నియామకంలో మాలలకు అన్యాయం జరుగుతోందని,ఒక తరం విద్యార్థులు, నిరుద్యోగులు అవకాశాలు కోల్పోయేలా ఈ విధానం ఉండకూడదని స్పష్టం చేశారు.గత 30 ఏళ్లుగా వర్గీకరణకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలు చేస్తున్నామని, రాష్ట్రంలోని మంత్రులు,ఎమ్మెల్యేలకు అనేకసార్లు వినతిపత్రాలు అందజేసినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. మాల విద్యార్థులు ఎంతో కష్టపడి చదువుకున్నప్పటికీ,నియామకాల సమయంలో రోస్టర్ లోపాల వల్ల వారి కష్టం వృథా అవుతోందని వాపోయారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ, ప్రస్తుత రోస్టర్ విధానం వల్ల మాల ఉద్యోగులు, విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతోందని అన్నారు. మాలలకు జరుగుతున్న ఈ అన్యాయాన్ని అరికట్టి,విద్య,ఉద్యోగ రంగాల్లో సమాన అవకాశాలు కల్పించేలా రోస్టర్ విధానాన్ని సవరించాలని నాయకులు డిమాండ్ చేశారు.

## కారు ద్విచక్ర వాహనం ఢీ ఒకరికి తీవ్రగాయాలు

ప్రజా పక్షం/లోకేశ్వరం : లోకేశ్వరం మండలంలోని సేవాలాల్ తండా గ్రామ సమీపంలో ఎం ప్రవీణ్ రెడ్డి ధర్మోర లవ్ దే కుమార్ లక్ష్మీ నగర్ తాండ ఇరువురి కారు,ద్విచక్ర వాహనం ఢీకొని లవ్దే కుమార్ కు తీవ్ర గాయాలు కాగా భైంసా ఏరియా ఆసుపత్రి తరలించారు.ఎస్సై ప్రదీప్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతామని తెలిపారు.

## వరి సాగు చేసే రైతులు డీలర్ వద్ద ఆన్లైన్ చేసుకోవాలి

ప్రజా పక్షం/లోకేశ్వరం : లోకేశ్వరం మండలంలోని ఏవో గిరిరాజ్ మాట్లాడుతూ సన్న రకం సాగు చేసే రైతులు 10 9 2026 లోగా సన్న రకాల విత్తనాలను విత్తన డీలర్ వద్ద ఆన్లైన్ నమోదు చేసుకోవాలని తెలిపారు.సొంత విత్తనాలు ఇతర రైతుల వద్ద నుండి విత్తనాలు పరిశోధన కేంద్రాలు లేదా అనుమతించబడిన ఇతర వనరుల నుండి విత్తనాలు పొందిన రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ వద్ద రైతు ధృవీకరణ పత్రం సమర్పించి నమోదు చేసుకోవాలి.రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఏఓ తెలిపారు.

## సర్ కేంద్రంలో ఓటర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ పట్టణంలోని గాజుల్పేట్ పంచశీల్ కాలేజీలో జరుగుతున్న ఎస్.ఐ.ఆర్ (సర్) ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించి, ఓటర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ జాయింట్ సెక్రటరీ సయ్యద్ హైదర్ డిమాండ్ చేశారు.అక్కడ బి.ఎల్.వోలు, బి.ఎల్.ఏలతో నిర్వహించిన సమావేశానికి హాజరైన ఆయన, నోటీసుల జారీ మరియు స్వీకరణ ప్రక్రియల సమయంలో ఓటర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై డిప్యూటీ తహసీల్దార్ శేఖర్‌తో మాట్లాడి చర్చించారు. దీనిపై డిప్యూటీ తహసీల్దార్ శేఖర్ స్పందిస్తూ, ప్రజా సమస్యలను చట్టపరిధిలో పరిష్కరిస్తూ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను సజావుగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

## వృక్షంతో బంధం.. పర్యావరణ సుగంధం

ప్రజాపక్షం/భైంసా : అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచేది రక్షాబంధన్. రక్షాబంధన్ సందర్భంగా అన్నదమ్ములకు రాఖీ కట్టి.. కలకాలం రక్షణగా ఉండాలని, అన్నదమ్ముల నుంచి రక్షణ కోరుకుంటారు ఆడపడుచులు.కానీ ఓ పాఠశాల విద్యార్థులు మాత్రం రక్షాబంధన్ ను వినూత్నంగా వృక్షాబంధన్ గా జరుపుకున్నారు .మానవ మనుగడకు మొక్కలే జీవనాధారామని అందరికీ తెలుసు.అయినా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే చెట్లను మనిషి అభివృద్ధి పేరిట నరికేస్తున్నారు. పాఠశాల విద్యార్థులతో పరిసర ప్రాంతాల్లోని మొక్కలు, చెట్లకు రాఖీలు కట్టి రక్షాబంధన్ ను వినూత్నంగా జరుపుకున్నారు. విద్యార్థులే గ్రీన్ టీమ్ ఏర్పడి పాఠశాలలో నాటిన మొక్కలకు సంరక్షణ బాధ్యతలు చేపట్టారు.ఉత్సాహంగా జరుపుకున్నారు.వృక్షాబంధన్‌కు రాఖీ కట్టి ఇటువంటి చెట్లను కాపాడుకుందాం అంటూ ప్రతిజ్ఞ చేశారు. మనిషి ప్రాణాలు నిలిపే, ప్రాణ వాయువును అందించే చెట్లు, మొక్కలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.హెచ్ఎం రాధిక,ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ నూతన కార్యవర్గం నియామకం



ప్రజాపక్షం/భీమ్‌గల్ : మండల కాంగ్రెస్ కమిటీ కార్యవర్గాన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు కె.నాగేష్ రెడ్డి ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మండలకాంగ్రెస్ అధ్యక్షులు మల్లెల లక్ష్మణ్ ప్రతిపాదనల మేరకు ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, అధికార ప్రతినిధుల నియామకాలకు ఆమోదం లభించింది. ఈ నియామకాలు తక్షణమే అమలులోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రభుత్వసంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నూతన కార్యవర్గ సభ్యులకు సూచించారు. మండల స్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేయటంతో పాటు గ్రామస్థాయిలో కాంగ్రెస్ కార్యకలాపాలను విస్తరించేందుకు కార్యవర్గం సమిష్టిగా పని చేయనుంది. **నూతనంగా ఏర్పడిన కార్యవర్గం :** అధికార ప్రతినిధిగా వాకా మహేష్, ఉపాధ్యక్షులు తెడ్డు అశోక్, అరికెల సాయిలు, రామావత్ స్వామి నాయక్, గున్నాల శ్రీధర్‌గౌడ్, కొత్త శంకర్, ప్రధాన కార్యదర్శులు జలం గౌడ్, తోట శివక్రాంతి, రమేష్‌నాయక్, రాగుల మోహన్, సిద్ధపల్లి లక్ష్మణ్, అజర్, కార్యదర్శులుగా రాజేందర్‌గౌడ్, గట్టు సతీష్, పర్స విఘ్నేష్ నూతనంగా నియమితులైన నాయకులకు కాంగ్రె శ్రేణులుఅభినందనలు తెలియజేస్తూ పార్టీ అభివృద్ధికి వారు కృషి చేయాలని ఆకాంక్షించారు.

## ఉద్యోగుల ఆరోగ్య పథకం అమలులో అధికారుల అలసత్వం

### టిజిఇ జెఎసి చైర్మన్




ప్రజాపక్షం/నిజామాబాద్ : ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని టీజీఈ జిల్లా చైర్మన్ సుమన్‌కుమార్ అధ్యక్షతన నగరంలోని ధర్నాచౌక్‌లో మహాధర్నా నిర్వహించి మాట్లాడారు. సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన 3 హామీలు అమలు కాలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలందించేదుకు ఉద్దేశించి ఈ హెచ్‌ఎస్‌ను ప్రభుత్వం పటిష్టంగా సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈహెచ్ఎస్ను అమలులో వివిధ సమస్యలను ప్రభుత్వం వెంటనే గుర్తించి పరిష్కరించాలన్నారు. హాస్పిటల్ యాజమాన్యాలకు పాత బకాయిలు ఇంతవరకు ప్రభుత్వం చెల్లించలేదని, నగదు రహిత వైద్య సేవలు ఆరోగ్య కార్డుల వినియోగం చికిత్స అందుబాటు వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. గత 3 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు గెజిటెడ్ అధికారులు, పెన్షనర్లు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న 2వ పే రివిజన్ కమిటీ నివేదికను ప్రభుత్వం ప్రకటించాలన్నారు. జూన్ 2 లోగా పీఆర్‌సీ నివేదికను కమిటీ నుంచి తెప్పించుకుంటామని సిఎం చెప్పిన హామీ అమలు కాలేదన్నారు. ఉద్యోగుల పదవి విరమణ అనంతరం జీవితానికి ఆర్థిక భద్రత కల్పించే విషయంలో పెన్షన్ విధానం అత్యంత కీలకమైందన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న సీపీఎస్ రద్దు చేసి ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీం ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. జెఎసి డిమాండ్ల నిమిత్తం ప్రభుత్వం ముందుకొచ్చి ఉద్యోగ ఉపాధ్యాయ గెలిచి అధికారులక ఆర్మికుల, పెన్షనర్ల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని కోరుతున్నామన్నారు.

## ఎడపల్లి మండల వ్యాప్తంగా సర్‌పై గ్రామసభలు

ప్రజాపక్షం/ఎడపల్లి: రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎడపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం గ్రామసభలను నిర్వహించారు. ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో జరిగిన ఈ సమావేశాలకు సర్పంచులు, వార్డు మెంబర్లు, బిఎల్‌వోలు, జీపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ గ్రామసభలలో 2026ముసాయిదా ఓటర్ జాబితాను చదివి వినిపించారు. జాబితాలో నుంచి తొలగించిన మరణించిన వారు, వేరే ప్రాంతాలకు వెళ్లిన వారు, ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఉన్న ఓట్ల వివరాలను ప్రజలకు స్పష్టంగా వివరించారు. అలాగే ఓటర్ల సర్వే సమయంలో దొర్లిన తప్పులను సరిదిద్దే క్రమంలో భాగంగా జారీ చేసిన నోటీసుల వివరాలను కూడా వెల్లడించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దత్తాత్రి మాట్లాడుతూ.. అక్టోబర్ 1నాటికి 2026 నాటికి 18సంవత్సరాలు నిండే యువత కొత్త ఓటరు నమోదు కోసం ఫారమ్ 6 సమాచారంలో మార్పులు చేర్పుల కోసం ఫారమ్ 8 తొలగింపుల కోసం ఫారమ్ 7 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ దరఖాస్తులను సెప్టెంబర్ 16వరకు స్వీకరిస్తామని తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు సంబంధించిన విచారణ తేదీలను ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు. నోటీసులు పొందినవారు నిర్ణయించిన తేదీల్లో జరిగే విచారణకు హాజరై తమ వివరాలను సరిచేసుకోవాలని సూచించారు. ముసాయిదా ఓటర్ జాబితా పారదర్శకత కోసం సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఎడపల్లి మండలంలో మొత్తం 6591ఓటర్లకు నోటీసులు అందచేయడం జరిగిందన్నారు.గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పలు రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఓటర్ల సవరణ ప్రక్రియలో భాగంగా రెండో విడత గ్రామసభలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయని రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్, నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ తాహెర్ బిన్ హందాన్ తెలిపారు.నిర్మల్ నియోజకవర్గంలో ప్రతి బూత్‌కు ఒక బీఎల్ఏ బృందాన్ని,సూపర్‌వైజర్లను, మండల పార్టీ అధ్యక్షులను సమన్వయం చేస్తూ మొదటి విడతను విజయవంతంగా పూర్తి చేశామని,పలు మండలాల్లో 100 శాతం నమోదు సాధించామని వివరించారు.రెండో విడతలో భాగంగా సోన్, లక్ష్మణచాంద, మామడ మండలాల్లోని సుమారు ఏడు గ్రామసభలకు హాజరై పరిస్థితులను పరిశీలించినట్లు ఆయన పేర్కొన్నారు.ఓటర్ల జాబితాలో పేర్లు,ఇంటిపేర్లలో సాంకేతిక లోపాలు లేదా మార్పులు ఉన్నవారికి నోటీసులు జారీ చేయడంపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,కేవలం తప్పులను సరిదిద్దడానికే ఈ ప్రక్రియ అని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్,డీపీఓ సూచనల మేరకు యంత్రాంగం పనిచేస్తోందని,ఈ నెల 16వ తేదీ వరకు ఈ సవరణ ప్రక్రియను పూర్తి చేసేందుకు తగిన సమయం ఉందని చెప్పారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు రాజ్యాంగబద్ధమైన కీలక అధికారమని,అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరూ నమోదు కాకుండా మిగిలిపోకూడదనేది టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు స్పష్టమైన ఆదేశమని తెలిపారు.క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచారాన్ని ప్రతిరోజూ సాయంత్రం 7 గంటల లోపు పార్టీ కనెక్టింగ్ సెంటర్ ద్వారా ఏఐసీసీకి పంపిస్తున్నామని వివరించారు.అర్హులైన పౌరులందరినీ ఓటర్లుగా నమోదు చేయించేందుకు మీడియా సహకరించాలని,సమస్యలు ఉన్న ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## ఆత్మకు పరమాత్మతో ఉండే పవిత్ర బంధమే రక్షాబంధన్

### పిసిసి అధ్యక్షుడికి రాఖీ కట్టిన సునీత బహెన్‌జీ

ప్రజాపక్షం/నిజామాబాద్ : రక్షాబంధన్ అనేది కేవలం సోదర సోదరీమణుల బంధం కాదని, ఆత్మకు పరమాత్మతో ఉండే పవిత్ర బంధమని బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నాందేవ్‌వాడ కేంద్రం నిర్వాహకురాలు సునీత బహెన్‌జీ అన్నారు. నిజామాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్,డిసిసి అధ్యక్షులు నగేష్‌రెడ్డి, డిసిసి కార్పోరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, నుడా చైర్మన్ కేశ వేణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్‌లకు సునీత బహెన్‌జీ పవిత్ర దారాన్ని (రాఖీలు) కట్టి మిఠాయిలు అందించి ఆశీర్వాదాలు అందజేశారు. కార్యక్రమంలో డీసీసీ డీసీసీ మాజీ అధ్యక్షులు, రాష్ట్ర కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణపై అవగాహన

ప్రజాపక్షం/ మావల: ఆదిలాబాద్ గ్రామీణ మండలం అనుకుంట గ్రామంలో గురువారం కౌన్సిలర్ సరిత, బీఎల్ఓ రాధ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ సూపర్‌వైజర్ సాయికుమార్ మాట్లాడుతూ... 18 ఏళ్లు పూర్తయిన వారు ఫారం 8, తొలగింపులకు ఫారం 7 ఉపయోగించుకోవాలని తెలిపారు. నోటీసులు వచ్చిన వారు వెంటనే పరిశీలించి అవసరమైన ధ్రువపత్రాలు సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## కుక్కల స్వైరవిహారం

### ప్రజలపై కుక్కల దాడి

ప్రజాపక్షం/మోర్తాడ్ : మండల కేంద్రంలోని వివిధ వార్డులలో కుక్కలు ఎక్కువై స్వైరవిహారం చేస్తున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని 5వ వార్డులో ఒకరిని విపరీతంగా కరిచినట్లు తెలిపారు. అలాగే పలు కాలనీల్లో కూడా కొందరిని కరిచినట్లు తెలిపారు. తక్షణమే కుక్కల నియంత్రణ చేపట్టాలని లేనిచో గ్రామంలో కుక్కలు ఇంకా ఎక్కువ మందిని కరిచే అవకాశాలున్నాయని దీన్ని దృష్టిలో ఉంచుకుని కుక్కలు గ్రామంలో ఇంకా ఎవరిని కరవక ముందే ముందస్తు చర్యల్లో భాగంగా యుద్ధప్రాతిపదికన కుక్కలను నియంత్రణ చేపట్టాలని సర్పంచ్, పంచాయతీ అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## చెట్లు మనకు ఆక్సిజన్‌ను అందిస్తాయి

ప్రజాపక్షం/మోర్తాడ్ : మండలంలోని పాలెం జడ్పీహెచ్ఎస్ లో విద్యార్థులు వినూత్నంగా రాఖీ పౌర్ణమి సందర్భంగా గురువారం చెట్లకు రాఖీలను కట్టి వృక్ష రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నిర్వహించిన జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు మమత మాట్లాడుతూ చెట్లు మనకు ఆక్సిజన్ ఇస్తూ ప్రజలను కాపాడుతున్నాయని వాటిని సంరక్షించే బాధ్యత మనం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్‌రావు, ఉపాధ్యాయులు అభినందించారు.

## విద్యార్థులకు కనీస సామర్థ్యాలు ఏర్పాటుకు కృషి చేయాలి

ప్రజాపక్షం/మోర్తాడ్ : మండల కేంద్రంలో గురువారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఎఫ్ఎల్ఎన్‌పై ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశాన్ని ఎంఈఓ సమ్మిరెడ్డి నిర్వహించారు.ఉపాధ్యాయులందరూ విద్యార్థులకు కనీస సామర్థ్యాలు వచ్చుటకు కృషి చేయాలని, ఎఫ్ఎల్ఎన్ స్టాండ్ ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేసుకోవాలని ఎంఈఓ తెలిపారు. సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, మోహన్, సీఆర్‌పీలు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, అనురాగానికి ప్రతీక

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, అనురాగాలకి ప్రతీక రక్షాబంధనం అని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. గురువారం రాఖీ పండుగను పురస్కరించుకొని ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయానికి చెందిన సిస్టర్స్ కమిషనర్ కార్యాలయంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్యను కలిసి రాఖీ కట్టారు. పోలీస్ శాఖ చేస్తున్న సేవలను గుర్తించి ప్రజల నుండి ఈ రకమైన అభినందన రావటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీస్ సిస్టర్స్ పోలీస్ కమిషనర్‌కి ఆశీస్సులు అందించారు.

## అర్హులందరికీ ఓటరు జాబితాలో చోటు కల్పించాలి

### ఆర్‌డిఒ సిహెచ్ కృష్ణయ్య

**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదయ్యేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆర్‌డిఒ సిహెచ్ కృష్ణయ్య ఆదేశించారు. కాగజ్ నగర్ పురపాలక పరిధిలోని పోచమ్మ బస్తీలో నిర్వహించిన ఎస్ఐఆర్ వార్డు సభలో మున్సిపల్ కమిషనర్ బి. తిరుపతి, ఎంఆర్ఒ ఎం. మధుకర్‌లతో కలిసి ఆయన ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సమీక్షించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా సమర్థవంతంగా పూర్తి చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వసీమున్నీసా, దుర్గం సూరజ్, ఎంఎ. వసీం అహ్మద్, మాణిక్యరావు, నాయకులు షబ్బీర్ హుస్సేన్, షేక్ హాజీ, బిఎల్ఓలు, సూపర్వైజర్లు, బిఎల్‌ఏలు పాల్గొన్నారు.

## అనర్హులకు ఇళ్ల కేటాయింపుపై బిఆర్ఎస్ ఆందోళన

**ప్రజాపక్షం / మందమర్రి :** డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలు జరిగాయంటూ బిఆర్ఎస్ నాయకులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో ఆగస్టు 25న వెల్లడించిన ఇళ్ల డ్రా ఫలితాల్లో అర్హులైన పేదలకు తీవ్ర అన్యాయం జరిగిందని వారు ఆరోపించారు. అర్హత ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఎంపిక జరగాలని స్పష్టం చేశారు. ఈ మేరకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్‌కు అందజేశారు.

## ఎల్కపల్లిలో వీధి దీపాల పునరుద్ధరణ

**ప్రజాపక్షం/పెంచికల్‌పేట్:** గ్రామ ప్రజల సౌకర్యం, భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ఎల్కపల్లి గ్రామంలో పాడైన వీధి దీపాల స్థానంలో కొత్త విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ భక్తు రాంచందర్ తెలిపారు. పెంచికల్‌పేట్ మండలంలోని ఎల్కపల్లి గ్రామంలో వర్షాకాలం కారణంగా పాడైన వీధి దీపాలను గుర్తించి పంచాయతీ అధికారులు కొత్త దీపాలను బిగించారు. గ్రామంలోని అన్ని వీధుల్లో తగినంత వెలుతురు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ తెలిపారు. ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## డిఎవి జాతీయ క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక

**ప్రజాపక్షం / కాగజ్‌నగర్:** కాగజ్ నగర్‌లోని డీఏవీ లక్ష్మీ పతి సింఘానియా పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పలు క్రీడల్లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల మీధానిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో విద్యార్థులు విశేష ప్రతిభ చాటారు. హ్యాండ్‌బాల్ అండర్–14 బాలికల విభాగంలో బంగారు పతకం సాధించారు. కరాటే అండర్–14 బాలికల విభాగంలో ఒక బంగారు, ఒక కాంస్య పతకం కైవసం చేసుకున్నారు. బాక్సింగ్ అండర్–14 విభాగంలోనూ విద్యార్థులు ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులు క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని ప్రిన్సిపల్ అంబదాస్ రావు, పిఇటి బాలకృష్ణ తెలిపారు.

# రైతాంగం ఉద్యమాలకు సిద్ధం కావాలి




**ప్రజా పక్షం/భైంసా :** దేశంలో రైతుల పరిస్థితి రోజురోజుకు దారుణంగా తయారవుతుందని, గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా, విత్తనాలు ఎరువుల ధరలు పెంచుకుంటూ పోతున్నారని, మోడీ ప్రభుత్వం భారత వ్యవసాయాన్ని కార్పొరేట్ల చేతుల్లో పెట్టె ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నాడని, వీటికి వ్యతిరేకంగా మహత్తర రైతాంగ ఉద్యమాలకు సిద్ధం కావాలని అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు జే రాజు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 8,9 న మంచిర్యాలలో జరిగే తెలంగాణ రాష్ట్ర 9వ మహాసభలను జయప్రదం చేయాలని భైంసా పట్టణంలోని అంబేద్కర్ వద్ద మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అయన మాట్లాడుతూ పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, సాగు పెట్టుబడులు పెరగడం, నకిలీ విత్తనాలు–ఎరువుల సమస్యలు, పంటలకు సరైన మార్కెట్ సౌకర్యాలు లేకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని తెలిపారు. మరోవైపు వ్యవసాయ కూలీలకు ఏడాది పొడవునా ఉపాధి లభించకపోవడంతో కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతులకు రక్షణ కల్పించే విధానాల స్థానంలో కార్పొరేట్ సంస్థలకు అనుకూలమైన విధానాలను అమలు చేస్తూ వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందని ఆరోపించారు.

## ఖేలో ఇండియా డైలాగ్‌లో ప్రధాని మోదీతో యువత ముఖాముఖి

**ప్రజా పక్షం/భైంసా:** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా దేశంలోని క్రీడాకారులు, యువత, విద్యార్థులతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యక్షంగా సంభాషించే “ఖేలో ఇండియా డైలాగ్ – ఖేల్ కీ బాత్ పీఎం మోదీ కే సాత్ తో” ప్రత్యేక కార్యక్రమాన్ని గోపాల్ రావ్ పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భైంసాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా ఉన్న యువ అథ్లెట్లు, యువత, యువ నాయకులు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. దేశవ్యాప్తంగా సుమారు 1,500కు పైగా విద్యాసంస్థల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో లక్షలాది మంది యువతీ యువకులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారుదేశంలో క్రీడా సంస్కృతిని మరింత పటిష్టం చేయాలంటే క్షేత్ర స్థాయి నుంచే ప్రతిభను గుర్తించి వెలికితీయడం అత్యంత అవసరమని ప్రధానమంత్రి నొక్కిచెప్పారు. ఈ సందర్భంగా ఆయన అందించిన “జో ఖేలేగా, వో ఖిలేగా” “ఆడేవాడే ఆనందంగా వికసిస్తాడు” అనే సందేశం యువతలో క్రీడల పట్ల మరింత స్ఫూర్తిని నింపింది. నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్య ఇంచార్జి ప్రిన్సిపాల్ డా. కె. రఘునాథ్ గారు, NSS ప్రోగ్రామ్ ఆఫీసర్ల డా జే. ఓంప్రకాష్, డా. మహేదా, ఫిజికల్ డైరెక్టర్ డా. సంతోష్ కంప్యూటర్ లెక్చరర్ దివ్య సమన్వయంతో కార్యక్రమాన్ని పర్యవకళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, యువత క్రీడలను తమ జీవితంలో భాగంగా చేసుకోవాలని, క్రీడలు కేవలం పోటీలకు మాత్రమే కాకుండా క్రమశిక్షణ, ఆరోగ్యం, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే గొప్ప సాధనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మేర యువ వాలంటీర్స్ సంఘం నర్సయ్య, సూర్యవంశీ రాజేశ్వర పటేల్ వాలంటీర్స్ కు విద్యార్థులకు వివిధ కీలకమైన అంశాలపై సూచనలు చేశారు. విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు, ప్రధానమంత్రి సందేశాన్ని నేరుగా వినే అరుదైన అవకాశాన్ని కల్పించిందని కళాశాల అధ్యాపకులు డా భీమారావు, డా. పవన్ కుమార్, డా. రవి కుమార్, ఆరే. రాజు, శ్రవణ్య, డా, కల్పన, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# నిర్మల్ జిల్లా కేంద్రంలో టిజిఇజెఎసి మహా ధర్నా

### పెండింగ్ బకాయిలు, డిఎలు వెంటనే చెల్లించాలి

**ప్రజాపక్షం/నిర్మల్ :** ఉద్యోగ, ఉపాధ్యాయ, గెజిటెడ్ అధికారులు, పెన్షనర్లు, కార్మికుల రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు గురువారం (27–08–2026) నిర్మల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట టిజిఇజెఎసి ఆధ్వర్యంలో మహా ధర్నా విజయవంతంగా నిర్వహించారు. దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేశారు. టిజిఇజెఎసి జిల్లా ఛైర్మన్ ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ 2వ పిఆర్‌సి ని వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను, రూ. 2 వేల కోట్ల బకాయి బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇహెచ్ఎస్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని, సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ పునరుద్ధరించాలని స్పష్టం చేశారు. సమస్యలు తీర్చకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాకు బిఆర్ఎస్ నాయకులు రామ్ కిషన్ రెడ్డి, మారుకొండ రాము, బీజేపీ నాయకుడు రావుల రామనాథ్, సీపీఐ, సీపీఎం నాయకులు ఎస్.ఎన్. రెడ్డి, కట్ల రాజన్నలు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌టియుటిఎస్‌గౌరవ అధ్యక్షుడు అహ్మద్, సెక్రటరీ జనరల్ గంగారెడ్డి, ఎస్‌టియుటిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జుట్టు గజేందర్, టిజిఇజెఎసి కోకన్వీనర్ తోట అశోక్ బాబు, ఎస్‌టియుటిఎస్ జాయింట్ సెక్రటరీ భూమయ్య యాదవ్, ఎస్‌టియు అసోసియేట్ ప్రెసిడెంట్ సంతోష్‌కుమార్, నాయకులు గెడామ్ అశోక్, రవికుమార్, సెక్రటరీ జనరల్ రమేష్, వివిధ శాఖల ప్రతినిధులు దేవేందర్, భీమ్‌రావు, అశోక్, రవి, విజయ్‌కుమార్, రవికాంత్, రాజేశ్వర్‌నాయక్, మహేంద్రాచారి, మహేందర్, అశోక్ కుమార్, అంబాజీ, నరేష్ కుమార్, జ్ఞానేశ్వర్, నవీన్ కుమార్, కిషన్, విక్రమ్‌రాజ్, రాజన్న, సురేష్, అరుణ్

## రాఖీ షాపుల్లో మున్సిపల్, ఫుడ్ సేఫ్టీ తనిఖీలు.. చర్యలు ఏవి?

**ప్రజాపక్షం/నిర్మల్ :** రాఖీ పండగను పురస్కరించుకుని నిర్మల్ పట్టణంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్, ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీల హడావుడి చేపట్టారు. పట్టణంలోని ప్రధాన రాఖీ షాపుల వద్ద విక్రయిస్తున్న తినుబండారాలను, స్వీట్లను ఫుడ్ ఇన్‌స్పెక్టర్ సునీత, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ తమ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ తినుబండారాలు ఎక్కడ తయారు చేస్తున్నారో తెలుసుకుని, ఆయా తయారీ కేంద్రాలను సందర్శించి నోటీసులు జారీ చేయడంతో పాటు పలు ఆహార నమూనాలను (ఫుడ్ శాంపిల్స్) సేకరించినట్లు అధికారులు తెలిపారు. పట్టణంలోని ప్రముఖ నారాయణ స్వీట్ హోమ్‌తో పాటు పలు హోటళ్లలో కూడా అధికారులు తనిఖీలు నిర్వహించారు. అయితే, ఈ తనిఖీల తర్వాత ఆయా యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారా లేదా అనేదే ఇప్పుడు పట్టణ వ్యాప్తంగా పెద్ద ప్రశ్నార్థకంగా మారింది. సమీకరించిన ఫుడ్ శాంపిల్స్ ల్యాబ్ రిపోర్టుల్లో ఏం తేలింది, ఇప్పటివరకు ఎంతమంది వ్యాపారులపై కేసులు నమోదు చేశారు, ఎంత జరిమానా విధించారు అనే వివరాలను అధికారులు ఇప్పటివరకు బహిర్గతం చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. రాఖీ పండగ వేళ పట్టణంలో భారీగా స్వీట్ల అమ్మకాలు జరుగుతుంటాయి. లాభార్జనే ధ్యేయంగా కొందరు కల్తీ స్వీట్లను మార్కెట్లోకి వదులుతున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రజల ఆరోగ్యం తీవ్ర ప్రమాదంలో పడుతుందని పలువురు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.

## సాంగ్వీలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**ప్రజాపక్షం/దిల్వార్‌పూర్ :** మండలంలోని సాంగ్వీ గ్రామ పంచాయతీ పరిధిలోని మల్లాపూర్ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలను గురువారం చిన్న పిల్లలు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధుల నడుమ అత్యంత కోలాహలంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకుని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం సాంగ్వీ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి గెజిటెడ్ అధికారుల ఆధ్వర్యంలో సమగ్ర పరిశీలన ప్రక్రియను చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో దిల్వార్‌పూర్ ఎంపీఓ గోవర్ధన్, ఉపసర్పంచ్ సందీప్ గౌడ్, ఉపాధ్యాయుడు కిషోర్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, గ్రామ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భూభారతి, 22-ఏ భూముల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** రాష్ట్రంలో భూభారతి, 22ఏ భూముల నమోదు మరియు సమగ్ర భూ రీసర్వే అంశాలపై గురువారం రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూభారతి డేటా ఆధారంగా ఎక్కడైనా 22ఏ విస్తీర్ణంలో తేడాలు వస్తే వాటిని పోర్టల్‌లోనే పరిష్కరించాలని సూచించారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూముల్లో 22ఏ కింద నమోదైన వివరాలను గుర్తించి, తహసీల్దార్ల నుంచి నిర్ణీత ప్రొఫార్మాలో నివేదికలు సేకరించాలన్నారు. ఇందుకోసం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్‌పిఒ) అమలు చేయాలని, ఎస్ఆర్ఓ (ఎస్ఆర్ఒ) స్థాయి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంచుకుని సమగ్ర భూ రీసర్వే నిర్వహించాలని, ఆ ఫలితాల ఆధారంగా జిల్లాలోని అన్ని గ్రామాల్లో రీసర్వే చేపడతామని తెలిపారు. భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ సహా పలువురు రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జల్సాలకు అలవాటై బైక్ దొంగిలించిన వ్యక్తి అరెస్ట్

### వాహనం స్వాధీనం

**ప్రజాపక్షం /లక్ష్మణచందా:** జల్సాలకు అలవాటు పడి మోటార్ సైకిల్‌ను దొంగిలించిన ఒక వ్యక్తిని లక్ష్మణచందా పోలీసులు అరెస్ట్ చేసి, ఆయన వద్ద నుంచి బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం., విజయవాడ అర్బన్, కొత్తపేట ప్రాంతానికి చెందిన గుండెల శ్రీనివాసరావు (42) తాపి మేస్త్రీగా పనిచేస్తుండేవాడు. గతంలో బోర్ పంపు పైపుల దొంగతనం కేసులో జైలుకు వెళ్లిన ఆయన, విడుదలయ్యాక మద్యం అలవాటు వల్ల ఇంట్లో గొడవలు జరగడంతో తెలంగాణకు వచ్చాడు. నిజామాబాద్ నుంచి లక్ష్మణచందా వచ్చి మేస్త్రీ వద్ద పనిచేసి, అనంతరం బాల్కొండకు మారాడు. వచ్చే ఆదాయం జల్సాలకు, ఇంటి ఖర్చులకు సరిపోకపోవడంతో దొంగతనానికి పాల్పడ్డాడు. ఈ నెల 26న మధ్యాహ్నం లక్ష్మణచందా గ్రామంలో ఒక ఇంటి ముందు తాళంచెవితో ఉన్న హీరో స్ప్లెండర్ ప్లస్ (టిజి18A4517) మోటార్ సైకిల్‌ను దొంగిలించాడు. అనంతరం సోన్ వైపు వెళ్తుండగా పోలీసుల తనిఖీలను చూసి భయపడి వెనక్కి తిరిగి, ధర్మారం గ్రామంలోని పోచమ్మ ఆలయ ఆవరణలో రాత్రి బస చేశాడు. గురువారం ఉదయం 10 గంటల ప్రాంతంలో ధర్మారం శివారులో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన ఆయనను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో దొంగతనం నేరాన్ని అంగీకరించడంతో అరెస్ట్ చేసి, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్లంబర్ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ టౌన్ :** భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న ప్లంబింగ్ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ కోరారు. జిల్లా కేంద్రంలోని వెస్టీజ్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ మీటింగ్ హాల్‌లో గురువారం నిర్వహించిన ప్లంబర్ యూనియన్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భవన నిర్మాణ రంగంలో ప్లంబింగ్ కార్మికుల పాత్ర కీలకమైనప్పటికీ, తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు సరైన వేదిక లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్లంబర్ కార్మికులకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు. పనిలో జరిగే ప్రమాదాలతో పాటు కార్మికులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్లంబర్ కార్మికుల కోసం నూతన కమిటీ ఏర్పాటు చేయాలని కార్మికులు నిర్ణయించారు.

## సిర్పూర్(టి) నూతన ఎంఇఒగా పర్ష చంద్రశేఖర్

**ప్రజాపక్షం / సిర్పూర్(టి) :** సిర్పూర్(టి) మండల నూతన విద్యాధికారిగా పర్ష చంద్ర శేఖర్ బాధ్యతలు స్వీకరించారు. స్థానిక ఎంఆర్సి భవనంలో గురువారం ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తూ విద్యా ప్రమాణాల మెరుగుదల, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు, విద్యార్థుల ప్రవేశాల పెంపునకు చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ ఎంఇఒ ప్రభాకర్, కౌటాల ఎంఇఒ నానాజీ, జడ్పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, బండ య్య, ప్రకాష్, కన్నయ్య, రవీందర్, ఎంఇఒ కార్యాలయ సిబ్బంది ప్రశాంత్, ప్రకాష్, మానస, పవన్, రమేష్, రాజేష్, సంతోష్, ప్రభాకర్, పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థినుల ఇక్కట్లు తీర్చిన దాస్ సేవా సమితి

**ప్రజాపక్షం / వాంకిడి :** వాంకిడి మండలంలోని బంబార ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థినుల కోసం నిర్మించిన నూతన మరుగుదొడ్లను గురువారం అందుబాటులోకి తీసుకొచ్చారు. పాఠశాలలో మరుగుదొడ్ల సౌకర్యం లేక బాలికలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్న హైదరాబాద్‌కు చెందిన దాస్ సేవా సమితి స్పందించి ఈ నిర్మాణాన్ని చేపట్టింది. మల్క యశస్వి టీమ్ ఆధ్వర్యంలో సుమారు రూ.6 లక్షల వ్యయంతో ఈ మరుగుదొడ్లను నిర్మించారు. దాస్ సేవా సమితి ప్రతినిధులు, మల్క యశస్వి టీమ్ సభ్యులు, సర్పంచ్ బెండరి కృష్ణాజీ, ఉప సర్పంచ్ జాడే సంతోష్, బిజెవైఎం మన్ కీ బాత్ రాష్ట్ర కన్వీనర్ ఎలాగతి సుచిత్, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి ప్రసన్న, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వార్డు సమస్యలపై కార్పొరేటర్ ముఖేష్ గౌడ్ ఆరా

**ప్రజాపక్షం / మంచిర్యాల టౌన్ :** 57వ డివిజన్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా కార్పొరేటర్ ముఖేష్ గౌడ్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. గురువారం ఆయన డివిజన్ పరిధిలో పర్యటించి స్థానికుల నుంచి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బిజెపి 57వ డివిజన్ ఇంచార్జి తరుణ్ సింగ్, నాయకులు మైలారం శ్రీనివాస్, ఎల్. విజయ్, బిజెపి జిల్లా కోకన్వీనర్లు పెండం సతీష్, కె. సదానందం, గడియారం మురళి, కె. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాపై ప్రత్యేక గ్రామసభ

**ప్రజాపక్షం / మందమర్రి :** ఓటరు జాబితా సవరణపై ఆదిల్‌పేట్ గ్రామపంచాయతీలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని ఆదిల్‌పేట్‌లో సర్పంచ్ పున్నం నెండుగురి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముసాయిదా ఓటరు జాబితాను గ్రామస్థుల సమక్షంలో చదివి వినిపించారు.18 ఏళ్లు నిండిన యువతీ యువకులు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. వయస్సు, చిరునామా తదితర వివరాల్లో తప్పులు ఉంటే నిర్ణీత ప్రక్రియ ద్వారా సవరణకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ఓటరు జాబితాలో తమ పేరును నిర్ధారించుకోవాలని సూచించారు.

# సింగరేణి ఉద్యోగులకు వేగంగా పెన్షన్ సేవలు

**ప్రజాపక్షం / మందమర్రి :** సింగరేణి ఉద్యోగులకు సిఎంపిఎఫ్ పెన్షన్ సేవలను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి పారదర్శకతతో అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్లు వై. భరత్ కుమార్, గోవర్ధన్ తెలిపారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం ఏరియా జిఎం ఎన్. రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సిఎంపిఎఫ్ సమీక్ష సమావేశంలో వారు మాట్లాడారు. సిఎంపిఎఫ్ పెన్షన్‌కు సంబంధించిన అన్ని లావాదేవీలను సికేర్స్ డిజిటల్ పోర్టల్ ద్వారా నిర్వహిస్తున్నామని వివరించారు. కొత్తగా వచ్చే పెన్షన్ క్లెయిమ్‌లను అత్యంత వేగంగా పరిష్కరించేందుకు ప్రయాస్ అనే నూతన విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ జీరో పెండింగ్ లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. ఏరియాలోని వివిధ గనుల్లో పెండింగ్‌లో ఉన్న పిఎఫ్, పెన్షన్ క్లెయిమ్‌లను




సంక్షేమ అధికారులు వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దళారుల ప్రమేయానికి తావులేకుండా ఉద్యోగులు నేరుగా సేవలు పొందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ వై. భరత్ కుమార్‌ను మందమర్రి ఏరియా అధికారులు శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో మందమర్రి ఏరియా డిజిఎం అశోక్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, సిఎంపిఎఫ్ సిబ్బంది ఎస్ఎస్ఎ అనిత, వరప్రసాద్, వెంకట్ రెడ్డి, వివిధ గనుల సంక్షేమాధికారులు, సింగరేణి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి విక్రేతకు రిమాండ్

దేవాపూర్ ఎస్ఐ ఎ. గంగారాం

**ప్రజాపక్షం / కాసిపేట :** గంజాయి విక్రయిస్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు దేవాపూర్ పోలీసులు తెలిపారు. దేవాపూర్ ఎంపిపిఎస్ పాఠశాల ముందు గురువారం అనుమానాస్పదంగా తిరుగుతున్న బెల్లంపల్లి బస్తీకి చెందిన ఎస్‌కె జమీర్ ను అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద ఉన్న కవర్‌ను తనిఖీ చేయగా 150 గ్రాముల గంజాయి లభ్యమైంది. పోలీసుల విచారణలో బెల్లంపల్లికి చెందిన ఎండి యోనిస్, చంటి, బన్ని, తాజ్ బాబా, విష్ణు, కిరణ్, సమీర్, అజయ్ అనే వ్యక్తులకు గంజాయి విక్రయిస్తున్నట్లు జమీర్ అంగీకరించాడు. దీంతో నిందితుడు జమీర్ తో పాటు కొనుగోలుదారులపై ఎన్డిపిఎస్ చట్టం కింద కేసులు నమోదు చేశారు. జమీర్ ను కోర్టులో హాజరుపరిచి లక్సెట్టిపేట జైలుకు రిమాండ్‌కు తరలించారు.



ఈ సందర్భంగా దేవాపూర్ ఎస్ఐ ఎ. గంగారాం మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల బారిన పడితే భవిష్యత్తు నాశనం కావడంతో పాటు కుటుంబాలు సమాజంపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. గంజాయి విక్రయాలు అక్రమ రవాణాపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని ఆయన స్పష్టం చేశారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

కలెక్టర్ హరిత

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, బూట్లు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, దుప్పట్లను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, మౌలిక వసతులు కల్పిస్తున్న నేపథ్యంలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు చదువుల్లో రాణించాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని, వెనుకబడిన వారిపై ప్రత్యేక దృష్టి సారించి అదనపు తరగతులు నిర్వహించాలని స్పష్టం చేశారు. విద్యా



ర్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, బడికి రాని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారు క్రమం తప్పకుండా హాజరయ్యేలా కృషి చేయాలని తెలిపారు. ఇంగ్లీష్, గణితం, సైన్స్ సబ్జెక్టుల్లో విద్యార్థులు పట్టు సాధించేలా ప్రయోగాత్మకంగా బోధించాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిసిడిఒ శకుంతల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లోతొర్రె గ్రామంలో వైద్య శిబిరం

**ప్రజాపక్షం / జన్నారం :** గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసేందుకు లోతొర్రె గ్రామంలో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జన్నారం మండలంలోని ఈ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఉమాశ్రీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గ్రామస్తులకు రాపిడ్ పరీక్షలు నిర్వహించి రక్త నమూనాలు సేకరించారు. అనారోగ్యంతో ఉన్న వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో డ్రై డే కార్యక్రమం నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. సీజనల్ వ్యాధుల పట్ల గ్రామస్తులకు అవగాహన కల్పించి వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకురాలు లక్ష్మి, ఆరోగ్య సహాయకులు పోచయ్య, కమలాకర్, ఎఎన్ఎం ప్రియాంక, ఆశా కార్యకర్త లీల, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు కవిత, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## తాటిపల్లి నదిలో మునిగి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం / కౌటాల :** చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నదిలో మునిగి ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. కౌటాల మండలంలోని తాటిపల్లి గ్రామానికి చెందిన కొసరే రాందాస్ నిన్న సాయంత్రం తన మామతో కలిసి స్థానిక తాటిపల్లి నదికి చేపలు పట్టేందుకు వెళ్లాడు. అక్కడ ప్రమాదవశాత్తు నీటిలో గల్లంతయ్యాడు. సమాచారం తెలుసుకున్న వెంటనే పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈరోజు నది నుంచి రాందాస్ మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు స్పష్టం చేశారు. ఈ గాలింపు చర్యల్లో కౌటాల సిఐ సంతోష్, ఎస్ఐ సతీష్, గ్రామ సర్పంచ్ బిడిగే సంతోష్ పాల్గొన్నారు.



## వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ హరిత

**ప్రజాపక్షం /ఆసిఫాబాద్ టౌన్ :** వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన మొక్కలు నాటే లక్ష్యాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణలోని ఖాళీ ప్రదేశాలలో అధికారులతో కలిసి ఆమె మొక్కలు నాటారు. జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్డి కార్పొరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/జన్నారం :** తెలంగాణ రాష్ట్రంలో రెడ్డి కార్పొరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేసి పేద రెడ్లను ఆదుకోవాలని రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుర్రం మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జన్నారం మండల కేంద్రంలో నిర్వహించిన రెడ్డి సంక్షేమ సంఘం సమావేశంలో సామాజికవర్గ సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. పేద రెడ్డి కులస్తుల సంక్షేమం దృష్ట్యా ముఖ్యమంత్రి ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్ ద్వారానే నిరుపేదలకు న్యాయం జరిగి ఆర్థిక పురోగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షుడు ఏనుగు సుభాష్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు సామ ప్రభాకర్ రెడ్డి, సంఘం నాయకులు, రెడ్డి బంధువులు పాల్గొన్నారు.

## రాజంపేటలో ప్రత్యేక గ్రామసభ

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ టౌన్ :** అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని రాజంపేట సర్పంచ్ బూర్స పోచయ్య సూచించారు. రాజంపేట గ్రామపంచాయతీ పరిధిలో సర్ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఓటరు జాబితాలో తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే బిఎల్ఓలకు తెలియజేసి సవరణ కార్యక్రమానికి సహకరించాలని అధికారులు కోరారు. వార్డు సభ్యుల ఫోరం జిల్లా కన్వీనర్ గులాం జావీద్, వార్డు సభ్యులు పోటుపల్లి లావణ్య, జాబరీ కిషోర్, బూరస భూపతి, తిరుశుల నసాయ్య, సిడం మీరా, డాక్టర్ కీర్తి, పంచాయతీ కార్యదర్శి సాయికుమార్, బిల్ కలెక్టర్ నాగేంద్ర, జూనియర్ అసిస్టెంట్ సంతోష్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ శ్రీనివాస్, జిపిఒ వామన్, బిఎల్ఓలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 33 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**ప్రజాపక్షం / సిర్పూర్-టి:** అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా తరలిస్తున్న 33 క్వింటాళ్ల ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యాన్ని సిర్పూర్‌టి పోలీసులు పట్టుకున్నారు. సిర్పూర్ టి పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు గురువారం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా టిఎస్ 20 టి 7422 నంబర్ గల బొలెరో వాహనాన్ని తనిఖీ చేశారు. వాహనంలో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా 33 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు గుర్తించారు.డిటి రాజ్‌కుమార్ పంచనామా నిర్వహించి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలించడం, నిల్వ చేయడం, విక్రయించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిర్పూర్‌టి పోలీసులు హెచ్చరించారు.

## అధిక సాంద్రత పత్తి సాగుతో అధిక దిగుబడులు

వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు

**ప్రజాపక్షం / హాజీపూర్ :** అధిక సాంద్రత పత్తి సాగులో శాస్త్రీయ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులతో పాటు మెరుగైన ఆదాయం పొందవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలిపారు. హాజీపూర్ మండలం సబ్బేపల్లి గ్రామంలో గురువారం కపాస్ క్రాంతి పథకంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, జగిత్యాల శాస్త్రవేత్తల బృందం ఆధ్వర్యంలో పత్తి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. పత్తి పంటలో రసం పీల్చు పురుగుల నివారణకు ఎకరానికి ఇమిడాక్లోప్రిడ్ 60 మి.లీ., ఎసిటామిప్రిడ్ 50 గ్రాములు పిచికారీ చేసుకోవాలని సూచించారు. వరి పంటలో కాండం తొలుచు పురుగు నివారణకు క్లోరాంట్రానిలిప్రోల్ గుళికలు, జామ తోటల్లో పండు ఈగ నివారణకు ఎకరానికి డైమిథోయేట్ 30 శాతం మందును 250 గ్రాముల చొప్పున వాడాలని వివరించారు.

# ఘనంగా రక్షాబంధన్(‘రాఖీ’) వేడుకలు



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** విద్యార్థుల్లో సోదరభావం దేశ భక్తి సంస్కృతి పరిరక్షణ పట్ల అవగాహన పెంపొందించే లక్ష్యంతో ముందస్తు రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో గురువారం ఈ వేడుకలు జరిగాయి. అదనపు కలెక్టర్ డిఇఒ ఆర్టిసి డిపో మేనేజర్ ఎంక్వైరీ అధికారి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు నర్సులతో పాటు మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి కి విద్యార్థులు రక్షలు కట్టి తమ ఆత్మీయతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు.



**కొత్తపల్లి :** కొత్తపల్లి మండలం పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎకో ఫ్రెండ్లీ రాఖీల పోటీలు నిర్వహించారు. విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు వివిధ రంగు రంగుల దారాలు, పూసలు, ఇతర అలంకరణ సామాగ్రిని ఉపయోగించి అందమైన ఆకృతులతో తయారు చేసి పలువురిని ఆకట్టున్నారు. విద్యా సంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వినోద్ రావు, వియంయు ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపికృష్ణ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



**కరీంనగర్ టౌన్ :** హనుమాన్‌నగర్‌లోని బ్లూ బెల్స్ హైస్కూల్‌లో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని నిర్వహించిన ఈ వేడుకలలో అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముల్ల మధ్య ఉన్న ప్రేమాన బంధం, ఆప్యాయత, పరస్పర రక్షణ భావాలను చాటుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మందల మల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ జంగ సునీత మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రక్షాబంధన్ అంటే కేవలం రాఖీ కట్టడం కాదని కుటుంబ బంధాలను బలోపేతం చేసే గొప్ప భారతీయ సంప్రదాయానికి ప్రతీక అని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

**రాజన్న సిరిసిల్ల :** సోదర–సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, రక్షణకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండగ రక్షాబంధన్ అని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ పల్లె రాజు రెడ్డి అన్నారు. గురువారం పాఠశాల ఆవరణలో రక్షాబంధన్ ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టి ప్రేమాభిమానాలను పంచుకున్నారు. పాఠశాల కుటుంబంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సహ విద్యార్థుల మధ్య కూడా పరస్పర ప్రేమ, గౌరవం, సహాయం రక్షణ భావన ఉండాలని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్‌శ్యామ్ దాస్‌నగర్ గ్రామంలోని యూనివర్సల్ ఐ.ఐ.టి.నీట్ ఫౌండేషన్ ఉన్నత పాఠశాలలో గురువారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాలికలు వారి సోదరులకు బొట్టు పెట్టి, రాఖీ కట్టి, హారతి ఇచ్చి, స్వీట్లు తినిపించారు. బాలురు అక్కా చెల్లెళ్ల వద్ద ఆశీర్వాదాలు పొంది బహుమతులు అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్ మాట్లాడుతూ తోబుట్టువుల బంధం ఎనలేనిదని, ఒకరికొకరు రక్ష అని, అలాగే దేశానికి రక్షణగా ఉండాలని పండుగ ప్రాముఖ్యతను వివరించారు.

**పెద్దపల్లి టౌన్ :** గురువారం రోజున గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఘనంగా ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయినులు ఉపాధ్యాయులకు మరియు కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ సార్,ప్రిన్సిపాల్ రవీందర్ కు సోదరా భావంతో రాఖీని కట్టి నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనిద్దరం దేశానికి రక్ష, అనే నినాదంతో రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శారదా మాట్లాడుతూ రక్షాబంధన్ అనేది ఒక రక్షణ బంధమని ఇది ఒక అన్నా చెల్లి,అక్క తమ్ముడి మధ్య జరిగే పవిత్ర బంధానికి ప్రతీకగా జరుపుకునే పండుగ అని, ప్రతి ఒక్కరు సోదర భావంతో ఉండాలని మాట్లాడారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాల్లు శారద,ఆమని, ,రవళి,శ్రీవిద్య,సరస్వతి,లీన మరియు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.






## కోటి భగవద్గీత పారాయణం

**ప్రజాపక్షం/రామగుండం :** శ్రావణ గురువారం, పౌర్ణమి పురస్కరించుకొని రామగుండం రైల్వేస్టేషన్ ఎదుట ఉన్న శ్రీషిరిడి సాయిబాబా మందిరంలో కోటి సంపూర్ణ భగవద్గీత పారాయణ యజ్ఞం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి సచ్చిదానంద స్వామీజీ, దత్త విజయానంద స్వామీజీల ఆశీస్సులతో సాయి మందిర కమిటి ఛైర్మన్ కన్నూరి సతీష్‌కుమార్ పర్యవేక్షణలో గీత జ్ఞాన ప్రవాహం బృందం బోధకురాలు వేగోళపు నర్మద ఆధ్వర్యంలో మహిళా భక్తులు గీత పారాయణం చేశారు. అనంతరం గీత బోధకురాలు నర్మదను మందిర పూజారి రాంపెల్లి శ్రీనివాస శర్మ శాలువాతో సన్మానించారు. ఆఖరి గురువారం సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.

## సామాన్యులను ఇబ్బంది పెడితే సహించం

**ప్రజాపక్షం /కోరుట్ల :** విద్యుత్ వినియోగానికి ప్రీపెయిడ్ విధానాన్ని తీసుకురావాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డా. రఘు అన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆయన ఆధ్వర్యంలో టీఆర్ఎస్ నేతలు గురువారం కోరుట్ల బస్టాండ్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డా.రఘు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు తాము వ్యతిరేకం కాదని అయితే విద్యుత్ వినియోగానికి ముందుగానే డబ్బులు చెల్లించే ప్రీపెయిడ్ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

## అన్నాచెల్లెళ్ల ఆత్మీయతకు అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ !

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** అక్క తమ్ముళ్ల ,అన్నాచెల్లెళ్ల ఆత్మీయ పండుగ రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల ప్రజలు శుక్రవారం ఆనందోత్సవాల మధ్య రక్షాబంధన్ వేడుకలు జరుపుకోనున్నారు.అన్నా చెల్లెళ్ల ఆత్మీయతకు అద్దం పట్టే పండుగ రాఖీ పౌర్ణమి.ప్రేమ ,అనురాగం ఆప్యాయతలకు ప్రతీకగా జరుపుకునే ఈ పర్వదినం కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేస్తుంది. సోదరుడికి కట్టే రాఖీలు సోదరీమణులకు రక్షణ కవచంగా నిలుస్తాయని విశ్వాసం. ప్రస్తుత మార్కెట్లో రుద్రాక్ష, స్టోన్,వెండి రాఖీలు ప్రత్యేకంగా నిలిచాయి.వాటితో పాటు కుందన్లు మెరుపులు జరితో స్పాంజితో,ఫోటో తో తయారుచేసిన రాఖీల సైతం మార్కెట్లోకి వచ్చాయి. చిన్నపిల్లలను ఆకర్షించేందుకు కార్టూన్ రాఖీలు కూడా మార్కెట్ లో విరివిగా లభిస్తున్నాయి. పాతకాలంలో అతిపెద్దగా ఉండే రాఖీలు ధరించేవారు రాను రాను అవి చిన్నగా మారిపోయాయి. కొందరు దూర ప్రాంతంలో ఉన్న సోదరులకు సోదరీమణులు కొరియర్, పోస్ట్ ఆఫీస్ ల ద్వారా ముందుగానే రాఖీలను పంపించారు.

**పుట్టింటికి చేరుకున్న ఆడపడుచులు :** మండల వ్యాప్తంగా ఆడపడుచులు ఈ ఏడాది రాఖీ పర్వదినాన్ని సుఖ సంతోషాలతో జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. రాఖీ పండుగ ఒకరోజు ముందుగానే పుట్టింటికి చేరుకునేందుకు ఆడపడుచులు తరలివచ్చారు . రాఖీ పర్వదినాన్ని రాఖీ పౌర్ణమి, శ్రావణ పౌర్ణమి,జంధ్యాల పౌర్ణమి ,పేర్లతో జరుపుకొని రాఖీ పౌర్ణమి పర్వదినానికి విశేష ప్రాముఖ్యత ఉన్నది.

**కిటకిటలాడుతున్న ఆర్టీసీ బస్సులు, రాఖీ దుకాణాలు :** రాఖీ పండుగ ఒక్కరోజు ముందే దూర ప్రాంతాలకు వెళ్లే ఆడపడుచులు ఆర్టీసీ బస్సులో ఒక్కసారిగా అత్యధికంగా ప్రయాణించడంతో బస్సులలో కాలు తీసి కాలు పెట్టే చోటు లేకపోవడంతో నాన్న ఇబ్బందులు పడుతున్నారు. రాఖీల దుకాణల వద్ద సైతం జన సందోహం కనిపిస్తుంది. అలాగే సోదరుడికి రక్షాబంధన్ కట్టిన తర్వాత హారతి ఇచ్చి నోరును తీపి చేసేందుకు స్వీట్స్ ను వాడుతుంటారు. అందులో భాగంగానే స్వీట్స్ దుకాణాలు బిజీగా ఉంటున్నాయి.



**రాఖీ తో ఆత్మీయతకు ప్రతీక :** రాఖీ పౌర్ణమి రోజున అక్కా చెల్లెళ్ళు తమ అన్నదమ్ముల చేతికి రాఖీ కట్టి వారు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటారు,అన్నదమ్ములు తమ అక్కా చెల్లెళ్లకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇస్తూ బహుమతులు అందిస్తారు .చిన్ననాటి అల్లరి ,ఆటపాటలు కలిసి గడిపిన మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కుటుంబ సభ్యులంతా ఆనందంగా ఈ పండుగను జరుపుకుంటారు.

**రాఖీ అన్న చెల్లెళ్ల బంధం :** రాఖి అనేది కేవలం ఒక దారం కాదు .అన్న చెల్లెళ్ల మధ్య ప్రేమ ,నమ్మకం ,ఆప్యాయత ఉంటాయి .మన బంధం కూడా ఎప్పటికీ ఇలాగే బలంగా ఉండాలని కోరుకుంటున్నాను .సోదరి సంతోషంలో సోదరుడి ఆనందం ,సోదరుడి విజయాల్లో సోదరి గర్వం దాగి ఉంటాయి .ఇలాంటి అందమైన బంధానికి ఈ పండుగ ఇబ్బందిగా చాటి చెబుతుంది.జీవితంలో ఎన్ని దూరాలు వచ్చినా మనసుల మధ్య దూరం రాకూడదు .ఎప్పటికీ ఒకరికొకరం అండగా ఉండాలని కోరుకుంటూ బాల్యంలో పంచుకున్న అల్లరి పెద్దయ్యాక పంచుకునే బాధ్యతలు ఇవన్నీ కలిపితేనే అన్న చెల్లెళ్ల బంధం .

**మారుతున్న కాలంలోనూ చెక్కుచెదరని బంధం :** కాలం మారుతున్న కుటుంబ బంధాల విలువ తగ్గకుండా ఉండేందుకు ఇలాంటి పండుగలు ఎంతో దోహదపడుతున్నాయి .ఉద్యోగాలు చదువులు వివాహాలు ఇతర కారణాలతో దూరంగా ఉన్న అన్నా చెల్లెల్లు రాఖీ పండుగ సందర్భంగా ఒకచోట చేరి తమ అనుబంధాన్ని గుర్తు చేసుకోవడం ప్రత్యేకంగా నిలుస్తుంది .

## రామమూర్తి సేవలు ఆదర్శనీయం

### మందమర్రి ఏరియా జిఎం రాధాకృష్ణ

**ప్రజాపక్షం / మందమర్రి :** సింగరేణి సంస్థలో సుదీర్ఘకాలం అంకితభావంతో పనిచేసిన కార్పొరేట్ ఇ అండ్ ఎం, సిహెచ్‌పి జిఎం సోమయాజులు వి. రామమూర్తి సేవలు అందరికీ ఆదర్శనీయమని మందమర్రి ఏరియా జిఎం ఎన్. రాధాకృష్ణ కొనియాడారు. ఈ నెలాఖరున రామమూర్తి పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో గురువారం జిఎం కార్యాలయంలో ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.అనంతరం రామమూర్తిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం జివిఎల్. ప్రసాద్, ఏరియా ఇ అండ్ ఎం ఇంజనీర్ బాలాజీ భగవతి జా, ఎఫ్ అండ్ ఎ ఎజిఎం ఆర్‌విఎస్‌ఆర్‌కె. ప్రసాద్, కెకె ఏజెంట్ ఖాదిర్, కెకె ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ రాంబాబు, ప్రాజెక్ట్ ఇంజనీర్ వంశీధర్, ఐఇడి డిజిఎం కిరణ్ కుమార్, ఆర్‌కెపి, సిహెచ్‌పి, ఎస్ఇ చంద్రమౌళి, ఇ అండ్ ఎం ఎస్ఇ నరేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు రేవంత్ రెడ్డి ఆర్థిక భరోసా

### ఉచిత షూ పంపిణీ చేసిన కౌన్సిలర్ చింతల రాజు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** విద్యార్థుల కు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉచితంగా మౌలిక వసతులు ఏర్పాటు చేసి ఆర్థికంగా భరోసా ఇస్తూ అండగా నిలుస్తున్నారని ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ చింతల రాజు అన్నారు.గురువారం 8వ వార్డు అశోక్ నగర్ లోప్రభుత్వ పాఠశాల లో ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా అందించిన షూ లను ముఖ్యఅతిథిగా హాజరైన కౌన్సిలర్ చింతల రాజు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చింతల రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకూడదన్న లక్ష్యంతో వారికి భరోసాగా షూ లను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.